ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 29, నవంబర్ 2023 16 పేజీలు

# ముగిసిన పార్టీల ప్రచారాలు


2వ పేజీలో...

**మిగిలిన ప్రలోభాల కసరత్తులు**

**పల్లెల్లో మూటల సంచులతో మాటు వేసిన నాయకులు**

**నాయకుల ఎత్తులను అరికట్టడానికి అధికారుల ప్రత్యేక వ్యూహాలు**

భద్రాచలం, ప్రభాతవార్త :
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీల ప్రచారాలకు మంగళవారంతో తెర పడింది. ఇక ఓటర్లను ప్రలోభాల కోసం ఎర వేయడం మిగిలింది. ఎన్నికల ప్రచార సమరంలో ఇన్ని రోజులు పల్లెల్లో మైకుల మోతలు



ఏజన్సీలో మావోయిస్టుల

# అలజడి

పూసుగుప్పలో లారీ దగ్ధం

ఎన్నికల వేళ ఉలికిపాటు

ఆందోళనలో మారుమూల గ్రామాల ప్రజలు

అప్రమత్తం అయిన పోలీసులు

పూసుగుప్ప వద్దిపేట బేస్ క్యాంపుల మధ్యలో ఘటన

2లో..

# పాపం లింగాల

పైసలు లేక పరేషాన్


అధికారపార్టీ అభ్యర్థికి అధిష్టానం రిక్తహస్తం?

సిఎం కెసిఆర్,మంత్రి మోసం చేసారని కేడర్ ఆవేదన



2వ పేజీలో...

మధిర,నవంబర్28 ప్రభాతవార్త
ఎన్నికల సమరంలో ప్రచార పర్వం ముగిసి తుది అంకం పోలింగ్‌కు సమయం ఆసన్నమవడంతో రాజకీయపార్టీలు అభ్యర్థుల విజయావకాశాలను మెరుగుపర్చుకోవడం కోసం ఓటర్లకు ప్రలోభాలతో వెలకట్టి ముందుకుసాగే అంకానికి

# ఓటర్లపై చివరి అస్త్రం


2వ పేజీలో...

- సంధించేందుకు సిద్ధమవుతున్న రాజకీయ నాయకులు
- ఇక మిగిలింది 'ధన'ర్థాణాలే...
- రహస్య సమావేశాలకు సన్నద్ధం
- తాయిలాలు, డబ్బులు పంచేందుకు సిద్ధమవుతున్న అనుచరులు



# ముగిసిన పార్టీల ప్రచారాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మోగాయి. ప్రతి రోజు ఏదో ఒక పార్టీకి చెందిన నేత రావడం ప్రచారాలు నిర్వహించడం సందడిగా కనిపించింది. కానీ ప్రచారాలకు మంగళవారం ముగింపు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు తెర లేపనున్నారు. ఎన్నికలకు రెండు రోజుల గడువు మాత్రమే ఉండడంతో ఓటర్లను మచ్చిక చేసుకుని తమ వైపు తిప్పుకునేందుకు అన్ని విధాల రంగం సిద్ధం చేసుకుంటున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు పోటా పోటీగా ముందుకు సాగుతున్నారు. గెలుపు కోసం తమదైన శైలిలో అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. గెలుపు కోసం తమదైన శైలిలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారు. ఇక నుండి గ్రామాలలో ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది పార్టీ నాయకులు కరపత్రాలతో పాటు పోలింగ్ చిట్టీలు ఇంటింటికి వెళ్ళి ఇస్తున్నారు. మరి కొంతమంది బూతుల వారీగా పోలింగ్ చిట్టీలను వేరు చేసి పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మిగిలిన రెండు రోజుల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఏదైనా ఎరవేయాలని దృఢ సంకల్పంతో ఆయా పార్టీల నేతలు చక్రం తిప్పుతున్నారు. ముఖ్యంగా మద్యం, డబ్బులు పంపిణీ చేసి ఓటర్లకు గాలం వేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనున్నందున ఓటర్ల లిస్టు ఆధారంగా ఆయా పార్టీల నేతలు కావాల్సినవన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. వివిధ ఉద్యోగాలు చేస్తూ వరంగల్, హైదరాబాద్ తదితర పట్టణాల్లో ఉంటున్న వారిని కూడా ఆరా తీస్తూ వారికి రవాణా ఖర్చులు చెల్లించి ఓట్లు వేయించుకునేలా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. నేతలు వ్యూహాలకు పదును పెడుతూ ఉండడంతో ఈ రెండు రోజుల పాటు గ్రామాలు మత్తులో మునిగి తేలనున్నాయి. ఇప్పటికే కొంతమంది ఇంటింటికి మద్యం సీసాలు సరఫరా చేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రెండు రోజుల పాటు మద్యం షాపుల మూసివేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నప్పటికి మద్యాన్ని ముందస్తు కొనుగోలు చేసి డంపు చేసుకున్నట్లు తెలుస్తుంది. నేతల చర్యలతో గ్రామాలలో ఎటువంటి పరిస్థితులు నెలకొంటాయో ఇక వేచి చూడాల్సిందే. అధికారులు డబ్బులు పంచుతున్న నాయకులపై నిఘా పెంచి ప్రభుత్వానికి అప్పగిస్తారా … లేదా .. వేచి చూడాల్సిందే. ఆయా నియోజకవర్గాల్లో నాయకులు పంచుతున్న డబ్బులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఏజెన్సీలో మావోయిస్టుల అలజడి

**చర్ల ప్రభాతవార్త:**

ఎన్నికల వేళ ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు అలజడి సృష్టించారు. బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన మావోయిస్టులు తాజాగా ఘటనకు పాల్పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎటువంటి అలజడులు పాల్పడతారో అని అటవిప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్న క్రమంలో మంగళవారం సాయంత్రం చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలో చర్ల పూసుగుప్ప ప్రధాన రహదారిపై లారీని తగలబెట్టారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దాన్యం సీజన్ కావడంతో చర్లకు చెందిన ఓ వ్యాపారి ఆ ప్రాంతంలో ధాన్యాన్ని కొనుగోలు చేసారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలో లోడ్ చేసి పూసుగుప్ప నుండి చర్ల తరలిస్తుండగా మార్గం మధ్యలో సాయుధ మావోయిస్టులు లారీని అడ్డగించారు. డ్రైవర్‌ను లారీ లోడ్ చేసిన ముఠా సభ్యులను క్రిందకు దింపి లారీ ఎవరిది.. ధాన్యం ఎవరు కొనుగోలు చేసారు… ఎక్కడికి వెళ్తుంది అని ఆరా తీసారు. అనంతరం లారీలో ఉన్న ధాన్యాన్ని క్రిందకు దింపాలని ముఠా సభ్యులకు హుకుం జారీ చేసారు. భయంతో ముఠా సభ్యులు హుటాహుటిన లారీలో ఉన్న ధాన్యాన్ని క్రిందకు దింపి అటుగా ఎవరూ రాకుండా ప్రధాన రహదారిపై అడ్డుగా ఉంచారు. లారీ క్రింద మొద్దులు పేర్చి డ్రైవర్‌ను డీజిల్ ట్యాంక్ లోంచి డీజిల్ తియ్యాలని సూచించడంతో డ్రైవర్(ముఠా సభ్యుడు) ఓనర్ తిడతాడని చెప్పడంతో ఆయనకు దేహశుద్ధి చేసి డీజిల్ తీసి గన్‌తో షూట్ చేసి మరి లారీని తగలబెట్టినట్లు తెలిసింది. ఈ ఘటనలో సుమారు 15 మంది వరకు సాయుధ మావోయిస్టులు పాల్గొన్నట్లు సమాచారం.

**-వణుకుతున్న పల్లెలు**

బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన మావోయిస్టులు తాజాగా ఓ ప్రైవేటు లారీని దగ్ధం చెయ్యడంతో ఏజెన్సీ ప్రాంతంలోని పల్లెలు వణుకుతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఒక రోజు గడువు మాత్రమే ఉండటంతో ఈ రెండు రోజుల్లో ఎటువంటి అలజడులు జరుగుతాయో అన్న ఆందోళన వ్యక్తం అవుతుంది.

**-అప్రమత్తం అయిన పోలీసులు**

తాజా ఘటనతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని భావించిన పోలీసులు అందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నిరంతరం నిఘా కొనసాగిస్తూ అటవి ప్రాంతంలో విస్తృత కూబింగ్ చేపట్టారు. అయినా మావోయిస్టులు తాజా ఘటనకు పాల్పడటంతో పోలీసులు ఉలికిపాటుకు గురయ్యారు. ఊహించని పరిణామం ఎదురుకావడంతో ఆ దిశగా విచారణ చేపట్టారు. కాగా లారీని దగ్ధం చేసిన కొద్దిసేపటికి అటవి ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులకు ఎదురుకాల్పులు జరుగుతున్నాయని ఊహగానాలు వినిపించాయి.

# ఆరు గ్యారంటీలకు మాది హామీ

**ఆపద్ధర్మ ప్రభుత్వం అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యం చేస్తుంది**

**పదికి పది సీట్లు మా ఖాతాలోకే**

**ఖమ్మం జిల్లా రాజకీయాలు విలక్షణమైనవి**

**విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి, తుమ్మల, సిపిఐ జాతీయ నాయకుడు కె.నారాయణ**



**ఖమ్మం రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు ఆపద్ధర్మ ప్రభుత్వం అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యం చేస్తుందని కేవలం కాంగ్రెస్ అభ్యర్థుల ఇండ్లపైన మాత్రమే ఐటీ పేరుతో దాడులు చేస్తుందని, దీనిని ప్రజలు సహించరని ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండల సాయి గణేష్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఒక ప్రభంజనం రాబోతుందని, అది కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుందన్నారు. రాబోయే ఫలితాలు ఒకవైపు ఉంటాయని, ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. అన్ని వర్గాల వారు కాంగ్రెస్‌ను గెలిపించడానికి ముందుకు వచ్చారని, ఇది మంచి పరిణామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కలలు ప్రజలు నేరవేర్చుందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతి, అక్రమాలకు నిలయంగా తెలంగాణ ప్రభుత్వం మారిందన్నారు. ప్రాజెక్టులలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించినట్లు తెలిపారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న చరిత్ర కల్వకుంట్ల కుటుంబానికి కుటుంబానికి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దోచుకున్న సొమ్మును వెలికి తీసి సంక్షేమం కోసం ఖర్చు చేస్తామన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రకటన ప్రకారం ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అమలు చేసే బాధ్యత మాది అన్నారు. భారత దేశంలో అత్యంత ధనవం తులైన ముఖ్యమంత్రి మరొకరు లేరన్నారు. జిల్లాలో పదికి పది సీట్లు 9 కాంగ్రెస్, ఒకటి సిపిఐ గెలవబోతుందన్నారు. లిక్కర్ కేసులో కవితను తప్పించేందుకు కేసీఆర్ అంతర్గతంగా బీజేపీతో దోస్తీ కట్టినట్లు తెలిపారు. కుటుంబ పాలనను వ్యతిరేకించడం కోసమే తాము కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామన్నారు. అక్టోబర్ 26న కేంద్ర ఎన్నికల కమిషన్ దగ్గరకు వెళ్లి రైతుబంధు కార్యక్రమం నోటిఫికేషన్ రాకముందే ఇవ్వాలని రిప్రజెంటేషన్ ఇచ్చామని, హరీష్‌రావు నోటి దురుసు వలనే రైతు బంధును ఈసీ నిలిపి వేసిందన్నారు. పచ్చి అబద్దాలు చెప్పే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ రైతుబంధు ఇచ్చేదాంట్లో వ్యతిరేకం అని అబూత కల్పనలు సృష్టించారని తెలిపారు.కొన్నిశక్తులు కూనంనేని ఓడించాలని పగటి కలలు కంటున్నారని 25 వేల మెజార్టీతో కూనంనేని గెలవబోతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అరాచకాలు, దోపిడీ ఫలితమే డిసెంబర్ 3న రాబోతున్న ఫలితాలు అన్నారు. మరో మూడు రజుల్లో మీ కష్టాలు తీరుతాయన్నారు. మాకు ఊహించని రీతిలో గెలుపు బాటలు వేశారన్నారు. అందుకు ఈ జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామాన్నారు. మా మీద నమ్మకంతో మంచి మెజార్టీతో గెలిపిస్తున్నందుకు మీ నమ్మకాన్ని నిలబెడతామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. దేశంలో, ఇండియాలో కూటమిలో సిపిఐ మాకు మద్దతు తెలిపిందని, వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు తెలిపారు. ఖమ్మంలో కేసీఆర్ వందల కోట్లు అక్రమ డబ్బుతో ఓటర్లను కొనుగోలు చేయడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని విమర్శించారు.

ఈ విలేకర్ల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ బిజెపి లాంటి ప్రమాదకర పార్టీ ఉందని, దానిని అంతమొందించేందుకు కాంగ్రెస్‌తో దోస్తీ కట్టినట్ట నారాయణ తెలిపారు. ఖమ్మంలో పొంగులేటి నామినేషన్ అడ్డుకోవాలని చూశారని, గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. వివేక్‌పై వేల కోట్ల రూపాయలు మార్చాడని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టినట్లు తెలిపారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు ఎంఎఫ్ గోపినాథ్‌పై మారణాయుధాలు కేసు పెట్టారని, ఇది దారుణమైన విషయమన్నారు. కక్ష సాధింపు చర్యలకు కేసీఆర్ పాల్పడుతున్నాడని అన్నారు. పదేళ్లుగా కేసీఆర్ తిన్న సొమ్ము కక్కించకుండా కేంద్రం ఏమి చేస్తుందన్నారు. కాంగ్రెస్ గెలుపు తధ్యమన్నారు. తులసి వనంలో గంజాయి మొక్క అని పువ్వాడ అజయ్‌ను ఉద్దేశించి విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మహ్మద్ మౌలానా, టిడిపి జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ, వైఎస్ఆర్‌టిపి,ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

# పాపం లింగాల

**(మొదటి పేజీ తరువాయి..)**

తెరలేచింది. ఎన్నికల ప్రచారాన్ని ముగింపు చేసిన తరువాత గ్రామాలలో పార్టీ శ్రేణులకు నగదును పంపిణీచేసే క్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద హైడ్రామా నెలకొంది. పార్టీప్రచారవ్యయాలకు సంబంధించి అధినాయకత్వం ద్వారా అందాల్సిన మొత్తం అందక పోవడంతో పార్టీ అభ్యర్థి లింగాలకమల్‌రాజ్ ఆవేదనకు, ఆందోళనకు గురయ్యారు. నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ద్వారా రావాల్సిన మొత్తంకు సంబంధించి ఆయననుండి రిక్తహస్తవు సమాధానం రావడంతో బిఆర్ఎస్ శిబిరంలో ఆందోళన నెలకొంది. ఈవిషయమై మధిరలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్న మండలాలకు చెందిన ముఖ్యనాయకులతో అభ్యర్థి విషయాన్ని పంచుకుని ఆవేదన వ్యక్తం చేయడంతో ఒకింత ఆగ్రహావేశాలకు లోనైన నాయకులు సిఎం కెసిఆర్, మంత్రిపువ్వాడ అజయ్‌లు నమ్మించి గొంతుకోసారని, మోసం చేసారని, ప్రత్యర్థి అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలతో ఆందోళనలకు సిద్ధమయ్యారు. ఈవిషయం ఆనోటాఈనోటా బయటకు పొక్కడంతో చర్చనీయాంశంగా మారింది

# ఓటర్లపై చివరి అస్త్రం

**కొత్తగూడెం, నవంబర్ 28 – ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికలు రణరంగాన్ని తలపిస్తున్నాయి.. మేం గొప్పంటూ .. మీరు తప్పంటూ అభ్యర్థులు పరస్పర వాగ్బాణాలు సంధిం చుకుంటున్నారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగియడంతో రహస్య సమావేశాలకు తెరలేపుతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా మూడో కంటికి తెలియకుండా రాత్రికి రాత్రే సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఓటుకు నోటు అన్న విధంగా ఓట్లను కొనుగోలు చేసేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. చలికాలంలో మాటల వేడి పుట్టి స్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పతాక స్థాయికి చేరిన ప్రచార పోరు చివరిరోజు మరింత రసవత్తరంగా మారింది. ఆఖరల్లో ఇబ్బందవుతుందనే ఉద్దేశంతో ఆ మేరకు సొత్తును ఇప్పటికే చేర్చారరన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. దగ్గరుండి పంచేదెవరు.? పంపకాలు సరిగ్గా సాగుతున్నాయా అని పరిశీలించే మూడో కన్ను ఎవరు.? ఇవన్నీ పోల్ మేనేజ్‌మెంట్ పేరిట అభ్యర్థులు రచించిన ప్రణాళికలో భాగమనే చెప్పకతప్పదు.

**– ఓటర్లపై చివరి అస్త్రం…**

ప్రస్తుతం బరిలో నిలిచిన అభ్యర్థుల్లో కొందరి సొంత నియోజకవర్గాలు ఓ చోట, పోటీ స్థానం మరోచోట… ఇంకొందరివి నివాస స్థలాలు ఓచోట, నియోజకవర్గ కేంద్రం మరోచోట ఉంటున్నాయి. తాము పోటీ చేస్తున్న నియోజకవర్గాల నుంచి మండలాలు, గ్రామాలకు తమ వారిని ప్రత్యేకంగా ఇంచార్జిలుగా నియమించారు. ఓటర్లకు నగదు పంపిణీ వ్యవహారాల బాధ్యతలను వీరికి అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ గ్రామం, బూత్ స్థాయిలోను సదరు ఇంచార్జి సూచన మేరకు స్థానిక నాయకుడు ఇంటింటికి తిరిగి నగదు పంచనున్నారు. ప్రత్యర్థి కంటే రూ.500 ఎక్కువిస్తేనే తటస్థుల ఓట్లు పండతాయని అభ్యర్థులకు, ముఖ్యనేతలు సలహాలి స్తున్నారు. చివరి క్షణంలో డబ్బు పంపిణీలో ఇబ్బందులు తలెత్తుతాయని, ముందుగానే లక్షిత ప్రదేశాలు, నాయకులకు చేరవేస్తున్నారు. ఇప్పటికే దివ్యాంగులు, వయోవృద్ధుల ఓట్లను పోస్టల్ బ్యాలెట్ పద్దతుల్లో స్వీకరించారు. వీరి జాబితాను సేకరించుకున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు, ఓటేసే ముందురోజు వారి కుటుంబ సభ్యుల్ని కలిసి ఓటుకు రూ.1500 వరకు ముట్టజెప్పినట్లు సమాచారం. ఎవరికి వారు తమ మెజార్టీలను పోస్టల్ ఓట్ల నుంచే అంచనా వేస్తున్నారు

**– ఇక మిగిలింది 'ధన'ర్బాణాలే…**

పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు, కాలనీలకు చెందిన ఓటర్ల అవసరాలను తెలుసుకొని ఆ దిశగా వారికి అభ్యర్థులు సమకూరుస్తున్నారు. కాలనీల్లో పార్కులను సామాగ్రి, సీసీ కెమేరాల ఏర్పాట్లు, వ్యాయామశాలలు, క్రీడా సామాగ్రి, మహిళలకు చీరలు తదితరాలను పంపిణీకి సిద్ధం చేశారు. కమ్యూనిటీల వారీగా ఆలయాలు నిర్మాణానికి, పండుగల కోసం నగదును పంపిస్తున్నారు. కుల సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రైవేట్ సంఘాలు, ఉద్యోగ సంఘాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నారు. గ్రామస్థాయిలో యువతను ఆకర్షించేందుకు గ్రంథాలయాల సౌకర్యాలు, క్రికెట్ కిట్లు, క్రీడా పరికరాలను ఉచితంగా ఇస్తున్నారు. ఇవన్నీ ఓటుకు ఇచ్చే నగదుకు అదనమే. తండాలు, గూడెలకు పొట్టేళ్లు, ఇంటికో కోడి పంపిణీ తదితర అంశాల్నీ పరిశీలిస్తున్నారు. ఇలా ఓటర్లకు తాయిలాలు ఇస్తూ తమవైపు తిప్పుకునేందుకు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని ఓ నియోజకవర్గంలో అభ్యర్థులు తమ సొంత సైన్యం, బంధువులు, అనుచరులు సాయంతో తాయిలాలు ఇచ్చేందుకు సమాయత్తమ వుతున్నారు. ప్రతీ వంద మందికి ఓ నాయకుడిని కేటాయించి వారితో ప్రతీ రెండు రోజులకొకసారి విందులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ పది మందికి ఒకరితో డిజిటల్ లావాదేవీల ద్వారా నగదు చేర్చాలని భావిస్తున్నారు. ఏది ఏమైనా సరే ఈసారి జరిగే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతోనే రాజకీయ నాయకులు పలువలు విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# విద్య ద్వారా వ్యవస్థ నిర్మాణం

**- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :**

విద్య ద్వారా వ్యవస్థ నిర్మాణం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వ విద్యాలయ బీసీసెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా జ్యోతి భా పూలే 133వ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యాలయ బీసీసెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉద్యోగులు, విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. మహనీయుల సంస్కం ణలు, దాని ద్వారా వచ్చిన మార్పుల ఆచరణ తగ్గిందని వాపోయారు. వారు దూరదృష్టితో చూపిన సంస్కరణలు, హక్కుల సాధన, విచక్ష ణారహితంగా ఉండాలి అన్నారు. విద్యార్థులు సోషల్ మీడయా వినియోగంలో ప్రగతి శీలత, హేతుబద్ధత, విచక్షణ అవసరం అన్నారు. వారు చేసిన పని గంటలు తద్వారా వచ్చిన కాంట్రిబ్యూషన్ తెలుసుకోవాలని అన్నారు. న్యాక్ ఎ+ గ్రేడ్ యూనివర్శిటీని కాపాడుకుందాం అన్నారు. విశ్రాంత విశ్వవిద్యాల ఆచార్యులు ఆచార్య కె.మురళీమనోహర్ ఈసందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానవంతం కాని దేశం అభివృద్ధి చెందదు అన్నారు. దేశంలో ఇంకా నిరక్షరాస్యత ఉందన్నారు. సామజాఇక సంస్కరణ ఇంటివద్దనే ప్రారంభం కావాలని అన్నారు. అందుకు జ్యోతిభాపూలే ఆదర్శం అన్నారు. చరిత్ర కనుమరగుతు అవుతుందన్నారు. వర్గ, వర్ణ



విచక్షణ కొనసాగుతుందన్నారు. వ్యవస్థ మార్పు విద్య ద్వారానే సాధ్యం అన్నారు. అంతకుముందు దూరవిద్య ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు పూలే

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :**

సామాజిక రుగ్మతలపై పోరాడి సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలహక్కులకోసం పాటు పడిన మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ అభిప్రాయం వ్యక్తంచేశారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ తిరునహరి శేషు ఆధ్వర్యంలో జరిగిన పూలే వర్ధంతి కార్యక్ర మంలో పాల్గొన్న డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ



అంటరానితనం బాల్యవివాహాలు కులవ్యవస్థ నిర్మూలన కోసం మహిళల హక్కుల కోసం వితంతు పునర్వివాహాల కోసం శూద్రులు అతి శూద్రులకు విద్యనేర్పించడానికి పాఠశాలలను ఏర్పాటుచేసిన సామాజిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. విద్య లేకపోవడమే అన్ని అనర్థాలకు మూలమని, సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి పూలే దంపతులు చేసిన కృషి మరువలేనిదని అభిప్రాయపడ్డారు. సామాజిక సంస్కరణల కోసం జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని పూలే బాటలో పయనించాల్సిన అవసరం ఉందని డాక్టర్ మంద శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ పుల్లారమేష్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చింత ప్రవీణ్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో భారీ ర్యాలీ తీసిన కాంగ్రెస్

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

మానుకోట జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వేలాదిమందితో మంగళవారం బారిప్రదర్శన చేసింది.మానుకోట పట్టణంలోనే 70వేల వరకు ఓట్లుఉండటంతో ప్రత్యేకంగా కేంద్రీకరించి చివరిరోజైన మంగళవారం ఉదయం10గంటల నుండి సాయంత్రం 3గంటలవరకు సాగింది .బస్టాండ్ సెంటర్‌నుండి రైల్వేస్టేషన్ మీదుగా అండర్ రైల్వేబ్రిడ్జినుండి నెహ్రూసెంటర్ యంఆర్ఓ కార్యాలయం నుండి మార్కెట్ నుండి కాంగ్రెస్ కార్యాలయం వరకు సాగిన ఈ ప్రదర్శనలో కార్యకర్తలు ఉత్సవహంగా పాల్గొనటంతో పాటు జై సోనియమ్మజైకాంగ్రెస్, మార్పురావాలి కాంగ్రెస్‌రావాలి అనేనినాదాల మధ్య వేలాది మందితో ప్రదర్శన చెయ్యగా మానుకోట ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటిచేస్తున్న మురళీనాయక్‌పట్టణ ప్రజలకు అబివాదం చేస్తూ పట్టణంఅంతా కలియతిరిగారు.ఈ ర్యాలీలో జిల్లాలోని అరుమండలాలోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.మొత్తాని చివరిరోజు ఒక విదంగా పట్టణ ఓటర్లను అకట్టుకోవడం కోసం చేసిన ప్రదర్శన కొంతమేరకు అనుకూలించిందనే చెప్పుకోవాలి .అట్లనే బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేఅభ్యర్థి శంకర్ నాయక్ అద్వర్యంలో కూడా వేలాది మందితో పట్టణంలో ర్యాలీ చేశారు ఈ ర్యాలీలో శంకర్‌నాయక్‌తో పాటు మంత్రి



సత్యవతి రాథోడ్,మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డిలు పాల్గొని ప్రజలకు అబివాదం చేశారు. బిజెపి అద్యర్యంలో కూడా పట్టణంలో ర్యాలీ చేపట్టారు ప్రదాన పార్టీలు ఓటర్లను అకట్టుకోవడం కోసం చివరి రోజు చేసి బారి ప్రదర్శన ఏ పార్టీకి మేలు జరుతుందోగాని తమ సత్తాను చాటుకున్నారు.

# సామాజిక రుగ్మతల నివారణకు విద్య అనివార్యం

**-దేశబోయిన వెంకన్న**

**మహబూబాబాద్‌రూరల్,నవంబర్28,ప్రభా తవార్త**

దేశంలో సామాజిక రుగ్మతల నివారణకు విద్య అనివార్యమని మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు దేశబోయిన వెంకన్న, గుగులోతు సత్యశంకర్‌లు అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబాపులే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపులే విస్తృంగా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నాయకునిగా పనిచేశారని అన్నారు. అగ్రవర్ణ బ్రహ్మణులకు ఎవరూ లోబడి ఉండరాదని నిక్కచ్చిగా తెలియజేసిన మహనీయుడు జ్యోతి



బుపులే అన్నారు. బాలికల కోసం, అట్టడుగు వర్గాల కోసం మొట్టమొదటగా పాఠశాలలను స్థాపించి అందరికి విద్యను అందించిన మహనీయుడని కొనియాడారు. అబాగ్యుల, పిల్లల కోసం మొట్టమొదటిగా అనాథశ్రమాన్ని స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాద్యాయులందరు విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం సిద్దోజు కవిత, శశిధర్, జనార్ధన్, బాలాష్టి రమేష్, బాలాజీ, యుగేందర్, శ్రీనివాస్, ఉస్మాన్, అరుణ, షమీమ్, అమనగల్, బలరాంతండా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, నరేష్, జి.నరేష్, జి.జ్యోతి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:**

మంగళవారం ఐటీడీఏ రోడ్డు నందులో ఉన్న మెడికల్ కాలనీకి చెందిన యరమల శ్రీనివాస రెడ్డి బెల్టు షాపు వద్ద అక్రమంగా అమ్మకానికి నిలువ ఉంచిన సుమారు 1.6 లీటర్ల మద్యంను పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్‌రావు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ మద్యం విలువ సుమారు రూ.1,782 ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కూనవరం రోడ్డులోని సందులో గల సుభాష్ నగర్ కాలనీకి చెందిన పోతురాజు విజయ బెల్టు షాపు వద్ద అక్రమంగా అమ్మకానికి నిలువ ఉంచిన సుమారు 2.3 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీని విలువ రూ.2,570 ఉంటుందని వెల్లడించారు.

### ప్రచారానికి ముగింపు.. ప్రలోభాలకు మొదలు..

**మల్హార్‌రావు, నవంబర్ 28, ప్రభాతవార్త**



రేపు జరుగనున్న సాధారణ ఎన్నికలకు 48గంటల ముందు అంటే మంగళవారం సాయంత్రం నాలుగు గంలకు ప్రచార సమయం ముగిసింది. దీంతో మైకులు మూగబోయాయి. కానీ అభ్యర్థులకు ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు మిగిలి ఉన్న బుధవారం పగలు, రాత్రిని సద్వినియోగం చేసుకోవడానికి, తుది దశ ప్రయత్నంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అన్ని పార్టీల అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గడిచిన 30రోజులు ఒక ఎత్తు, బుధవారం ఒక ఎత్తు అన్నట్లుగా మారింది వ్యవహారం. ఇదిలా ఉండగా ఓటర్ల చల్లని చూపు ఎవరిపై పడుతుందో ఎవరూ ఎమ్మెల్యేగా గెలుస్తారో..డిసెంబర్ 3వరకు వేచి చూడాల్సిందే.

ANNEXURE-47
FORAMATS C-1 TO C-8 and CA
FORMAT C-1
(for Candidate to Publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:-
(As per the Judgement Dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).
Name and address of candidate:
Name of Political Party: BHARAT RASHTRA SAMITHI
(Independent candidates should write "Independent" here)
Name of the Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY
Name of the Constituency: 115-WYRA (ST)
I, BANOTH MADANLAL (Name of Candidate), a candidate for the above mentioned Election declare for Public Information the following details about my Criminal antecedents.

(A) Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Metropolitan Magistrate Medchal Malkajgiri | PRC-0000246/2022 | | 417, 420, 506, 406 201 R/W 34 of IPC |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date (s) of order(S) | Description of office(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | - NA- | |


ANNEXURE-47
FORAMATS C-1 TO C-8 and CA
FORMAT C-1
(for Candidate to Publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:-
(As per the Judgement Dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).
Name and address of candidate:
Name of Political Party: BHARAT RASHTRA SAMITHI
(Independent candidates should write "Independent" here)
Name of the Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY
Name of the Constituency: 115-WYRA (ST)
I, BANOTH MADANLAL (Name of Candidate), a candidate for the above mentioned Election declare for Public Information the following details about my Criminal antecedents.

(A) Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Metropolitan Magistrate Medchal Malkajgiri | PRC-0000246/2022 | | 417, 420, 506, 406 201 R/W 34 of IPC |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date (s) of order(S) | Description of office(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | - NA- | |


In the case of election to Council of States of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:
1. The Particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspaper shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a Candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

**This may be Published in Newspapers and TV from the day following the last date for wihtdrawal of candidature and up to two days before the date of poll.**

# ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు

## -లక్ష్మీనగరం, ములకపాడులో మార్చ్ నిర్వహించిన పోలీసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల నియమావళిలో భాగంగా 48 గంటల ముందు నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుండి ప్రచారం నిలిచివేయాలని, బైండోవర్ చేసిన వ్యక్తులు ఎటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా వారికి విధించిన షరతులను



మితిమీరిన రూ.1లక్ష జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్



141/ఏ బెటాలియన్ సిబ్బంది లక్ష్మీనగరం, ములకపాడు తదితర గ్రామాల్లో మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగని పొదెం వీరయ్యను గెలిపించండి

## -కలిగినిడి వినోద్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రలోభాలకు భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదెం వీరయ్యను ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కలిగినిడి వినోద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో మంగళవారం జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వినోద్ ప్రజలతో మాట్లాడుతూ .. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా పార్టీ కోసం నీతిగా నిలబడి పార్టీలు మారకుండా కాంగ్రెస్‌లోనే ఉన్న వ్యక్తి పొదెం వీరయ్య అని,



భద్రాచలం నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ధనబలంతో ఓటర్లను కొనుగోలు చేయడం కోసం ప్రయత్నిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి ప్రలోభాలకు లొంగవద్దని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పొదెం వీరయ్యను



గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తుందని ఆయన ప్రజలకు తెలిపారు.

# కాంగ్రెస్ గాలికి కారు రివర్స్‌గేర్

**- నీతికి అవినీతికి మధ్య జరుగుతున్న ఎన్నిక - నలుమూలలా ఉప్పెనగా మారిన అశేష జనసమూహం - తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్**

మహబూబాబాద్, నవంబర్28, ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ గాలికి కారు రివర్స్ గేరుతో వెళ్తుందని తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి ఆయన పాల్గొనగా పార్టీ నాయకులు గజమాలతో సత్కరించారు. వివిధ వేషాధారణలతో డప్పుచప్పుళ్లతో పూలుచల్లుతూ ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఐ, వైస్సార్‌టిపి బలపర్చిన కాంగ్రెస్‌కు వస్తున్న అశేష జనవాహిని చూస్తేంటే మానుకోటలో భారీ మెజార్టీ ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నీతికి - అవినీతికి మధ్య జరుగుతున్న యుద్ధం ఈ ఎన్నికలు అని ప్రజలు ఎటువైపు ఉంటారో ఆలోచించుకోని ఓటు వేయాలని కోరారు. అంబేద్కర్ సెంటర్ నుండి అండర్‌బ్రిడ్జి వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బారులు తీరారని అన్నారు. హైద్రాబాద్ చుట్టుప్రక్కల నిజాం సర్కార్ కాలంలో 5లక్షల ఎకరాల భూములు ఉండగా ఆంధ్ర పాలకులు 2లక్షల ఎకరాలు తిన్నారని మిగిలిన 3లక్షల ఎకరాల్లో ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 50వేల ఏకరాలు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఒకప్పుడు పాత స్కూటర్ ఉన్న కేసిఆర్ ఇప్పుడు 5లక్షల కోట్లకు ఎగబాకాడాని ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ప్రతి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లక్షల కోట్లు అక్రమంగా సంపాదించుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటిని కక్కిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కనబడ్డ భూములను లాక్కోవడమే గాక సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి వారిపై అక్రమ కేసులు బనాయించాడని అన్నారు. ఇంకా ఇతని ఆటలు మరో మూడు రోజులు మాత్రమేనని ఆ తర్వాత మన అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అత్యధిక గెలువబోతున్నాని ఈ జనసమూహాన్ని చూస్తుంటేనే అర్థమవుతుందన్నారు. నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారుతానని కేసిఆర్ స్వయంగా చెప్పాడని కాంగ్రెస్ పార్టీకి అసలైన కార్యకర్తను నేనే అని పార్టీకి సిపాయిలాగా పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే ఈ నెల 30న జరిగే అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆ తల్లికి తెలంగాణ రాష్ట్రాన్ని బహుమతిగా ఇచ్చి రుణం తీర్చుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటిలైన మహాలక్ష్మి పథకం ద్వారా మహి ళలకు ప్రతినెలా రూ.2500, 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా కింద రైతులకు, కౌలురైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరిపంటకు రూ.500బోనస్ కల్పిస్తామన్నారు. గృహజ్యోతి



పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు రూ.5లక్షలు అందజేస్తామన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు 5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకంలో భాగంగా రూ.4వేల నెలవారి పెన్షన్, 10లక్షల రాజీవ్ ఆరోగ్యభీమా కల్పిస్తామన్నారు. రైతులకు ఏకరాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలన్ని తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమామురళినాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ శ్రీను, మండలపార్టీ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, ప్రకాష్‌రెడ్డి, విజయ్ సారధి, అజయ్‌సారధి, చెలమల నారాయణ, చిందిరాల జ్ఞానేశ్వర్, ప్రవీణ్, ముస్తఫా, స్వర్ణలత, లకావత్ పద్మ, దేవి, లక్ష్మి, మాలోతు నరేష్, రామునాయక్, పాల్గొన్నారు.




## నిజాయతీ పరుడైన పొదెం వీరయ్యను గెలిపించండి

## గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదెం వీరయ్యను ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, వర్సా శివరామకృష్ణలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని నర్సాపురం, కొత్తమారేడుబాక, పాత మారేడు బాక గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు ప్రజలతో మాట్లాడుతూ .. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా పార్టీ కోసం నీతిగా నిలబడి పార్టీలు మారకుండా కాంగ్రెస్‌లోనే ఉన్న వ్యక్తి పొదెం వీరయ్య అని, భద్రాచలం నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ధనబలంతో ఓటర్లను కొనుగోలు చేయడం కోసం ప్రయత్నిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి ప్రలోభాలకు లొంగవద్దని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పొదెం వీరయ్యను గెలుపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తుందని ఆయన ప్రజలకు తెలిపారు.

## శ్రీముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి డప్పు వాయిద్యాలు, మేళతాళాలు నడుమ, వేదమంత్రోచ్ఛరణాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు : సిఐ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: ఈ నెల 30న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ జరుగుతున్నందున ఎన్నికల నియమావళిలో భాగంగా 48 గంటల ముందు అనగా మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి ప్రచారం నిలిపివేయాలని భద్రాచలం పట్టణ వివిధ పార్టీ నాయకులకు, ప్రజానీకానికి భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన వ్యక్తులు కాకుండా ఓటర్లను ప్రభావితం చేసే వేరే నియోజకవర్గానికి సంబంధించిన వ్యక్తులు ఎవరు ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ మైకులు, లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని, ర్యాలీలు మీటింగ్‌లు నిర్వహించరాదని, వైన్ షాపులు కూడా మూసి వేయాల్సి ఉంటుందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినచో వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.

# హోరెత్తిన చివరిరోజు ప్రచారాలు

## -నిమిషాన్ని కూడా వృధాచేయని అభ్యర్థులు

మధిర,నవంబర్28 ప్రభాతవార్త

ఈనెల 30న జరుగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నేపధ్యంలో ప్రచారాల పర్వం మంగళవారం ముగిసింది. చివరిరోజు కావడంతో రాజకీయపార్టీలు నియోజకవర్గంలో ప్రచారాలతో హోరెత్తించారు. ప్రధానంగా ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీలు కాంగ్రెస్, టిఆర్ఎస్‌లతో పాటు సిపిఎం,బిజెపి పార్టీల ముఖ్య నాయకులు పెద్దఎతున్న ప్రచారాల్లో పాల్గొని తమ అభ్యర్థుల పక్షాన ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా పార్టీలు వారివారి ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూనే నియోజకవర్గం అభివృద్ధి ఎజెండాగా ప్రజల్లోకి ప్రచారాలుగా చేసారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క మధిర మున్సి పాలిటీ పరిధిలో,మండల పరిధిలోని గ్రామాల్లో రోడ్‌షోలలో పాల్గొనగా,మధిర నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్‌అభ్యర్థి లింగాలకమల్‌రాజ్ చివరిరోజు పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్నారు. సిపిఎం అభ్యర్థి పాలడుగుభాస్కర్ తో కలిసి సిపిఎం రాష్ట్రనాయకులు పోతినేని సుదర్శన్‌రావు ,పొన్నంవెంకటేశ్వర రావులు రోడ్‌షో నిర్వహిం చారు. బరిలో నిలిచిన భారతీయజనతాపార్టీ,స్వతంత్ర అభ్యర్థులు వారివారి ప్రచారాలను చేసుకున్నారు. గ్రామాలలో కూడా ఆయాపార్టీలకు చెందిన గ్రామస్థాయి నాయకులు ఇంటింటిప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారం ముగింపు సమయం దగ్గరపడుతున్న క్రమంలో అభ్యర్థుల్లో ఆసమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్న ఆరాటం తపన కనిపించింది.




## దయన్న అత్యధిక మెజార్టీతో గెలువడం ఖాయం

పెద్దవంగర,నవంబర్28,ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అత్యధిక మెజార్టీతో గెలువడం ఖాయమని ఆయన సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మంగళవారం దయాకర్‌రావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని గంట్లకుంట గ్రామంలో పాలకుర్తి యాదగిరిరావు, బందు వెంకన్నల ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో పాలకుర్తి ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ ఆధ్వర్యంలో, చిన్నవంగరలో పాకనాటి



విజయ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి, సుధీర్, శ్రీరామ్‌సంజయ్, చింతల భాస్కర్, శ్రీనివాస్, మెట్టు నగేష్, సునీల్‌రెడ్డి, సోమారెడ్డి, శేఖర్, శ్రీనివాస్, లింగమూర్తి, బిక్షపతి, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం పూర్తిచేసి ఆయకట్టుకు నీరందిస్తా

**-ఐటీ కంపెనీలు పెట్టించి యువతకు ఉపాధి చూపుతూ**

**-నాగెలుపు కాటారం మండలం నుంచే మొదలు కావాలి**

**-బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

ఓటమి భయంతో కాంగ్రెస్ అభ్యర్థి రోజురోజుకు దిగజారిపోతున్నాడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కాటారం మండలకేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి మాట్లాడారు. గారెపల్లి నుంచి కాటారం ప్రధాన కూడలి వరకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలువు కోసం కాంగ్రెస్ అభ్యర్థి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాడని, నిన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుమడిని మంథనికి తీసుకు వచ్చాడని, ప్రస్తుతం విజయశాంతితో బహిరంగ సభ పెట్టాడని అన్నారు. అంబేద్కర్ మనుమడు, విజయశాంతి రాకుంటే గెలువననే భయం పట్టుకుందని, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఆయన ఒకరి ఫోటోల కాళ్లకింద తన ఫోటో పెట్టుకునేలా దిగజారిపోయాడని ఆయన విమర్శించారు. ఆనాడు కాటారం మండలకేంద్రంలో ఇందిరమ్మ బోవమ్మ పెట్టి ఇందిరమ్మ పథకంలో ఇండ్ల బిల్లులు మాయం చేసి మండలానికి గోల్డ్ మెడల్ తీసుకువచ్చి కాటారంకు అపవాదు మూటగట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. మన ఒట్లతో అనేక ఏండ్లు ఈప్రాంతాన్ని పరిపాలించిన కుటుంబం అమెరికాకు పోయి ఆస్తులు కూడబెట్టుకున్నారే కానీ ఏనాడైన మనబిడ్డల గురించి లోచన చేశారా అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ మేనిఫేస్టో పథకాలతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తానన్నారు. ముఖ్యంగా ఇల్లులేని నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు మంజూరీ చేయించి ప్రభుత్వం మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. గ్రామాల్లో గృహలక్ష్మీ పథకం ద్వారా నిర్మించి ప్రతి ంటిలో తన సాయం ఉంటుందని హామీ ఇచ్చారు. నాలుగేండ్లలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి, సేవలు మీకళ్ల ముందే ఉన్నాయని, మళ్లీ ఆదరించి ఆశీర్వదిస్తే మీకుటుంబ సభ్యుడిలా ఐదేండ్లు సేవ చేస్తానని పుట్ట మధు హామీ ఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కర్రు నాగయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, భూపెల్లి రాజు, రామిళ్ల కిరణ్, రత్న సౌజన్య రెడ్డి, అయిత శకుంతల, శ్రీలక్ష్మీ చౌదరితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద కేజీల గంజాయి పట్టివేత

పాల్వంచ క్రైం, నవంబర్ 28 - ప్రభాతవార్త:

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు లారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు వంద కేజీల నిషేధిత ఎండు గంజాయిని పాల్వంచ పట్టణ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. వాహనాల తనిఖీలు భాగంగా కారులో గుర్తు తెలియని వ్యక్తులు వస్తుండగా వారిని ఆపి పోలీసులు ప్రశ్నించడంతో తడబడ్డారు. వెంటనే వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా కారు వెనుకనే ఒక లారీలో వంద కేజీల గంజాయిని తీసుకుపోతున్నట్లు వాళ్లు అంగీకరించారు. దీంతో పాల్వంచ పోలీసులు కారుతో పాటు లారీని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసాం

**భువనగిరి టౌన్, ప్రభాతవార్త:** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం ఆయన డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్రతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ మంగళవారంతో పూర్తి అవుతుందని, ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ వేసేందుకు వచ్చే వారు తమ వెంట 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రేపు ఉదయం పోలింగ్ సిబ్బంది అందరూ సంబంధిత డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో రిపోర్టు చేస్తారని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ వర్గానికి సంబంధించి ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో, ఆలేరు సంబంధించి ఇండోర్




స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్‌కు 72 గంటల ముందు నిఘాను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ రోజు పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వర్తిస్తుందని, 144 సెక్షన్ మంగళవారం సాయంత్రం నుండి వర్తిస్తుందని తెలిపారు. వార్త పత్రికలలో అభ్యంతకర, తప్పుదోవ పట్టించే ప్రకటనల పట్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు గాను, ప్రకటనల ముందస్తు ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి వీలుగా అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు కలెక్టరేటులో ఏర్పాటు చేయబడిన ఎంసిఎంసి కమిటీ ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై నిషేదం ఉందని తెలిపారు. డిసెంబరు 3వ తేదీన భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర పోలీసు బందోబస్తు వివరిస్తూ.. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి లిక్కర్ అమ్మకాలపై నిషేధం ఉందని, అలాగే ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేయరాదని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సివిజిల్, 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బందోబస్తు సంబంధించి అన్ని టీములు యాక్టివ్‌గా ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో క్విక్ రెస్పాన్స్ టీము పనిచేస్తుందని, ఐదు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో




200 మీటర్ల పరిధిలో నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు ఉంటాయని, ఇప్పటివరకు 11 కోట్ల 73 లక్షల విలువ గల లిక్కర్, నగదు, గంజాయి, బహుమతులకు సంబంధించినవి జప్తు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 1291 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలు కౌంటింగ్ తరువాత గోదాముకు వెళ్లేంత వరకు వంద శాతం పూర్తి బందోబస్తు ఉంటుందని తెలిపారు. 9 అబ్జర్వేషన్ టీములు మఫ్టీలో పని చేస్తున్నాయని, జిల్లాలోని మొత్తం 812 పోలింగ్ కేంద్రాలలో సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల వారు ఎన్నికల నిబంధనలకు తూచా తప్పకుండా పాటించి సహకరించాలని కోరారు.




## శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల సేఫ్ ఆన్ రోడ్ ర్యాలీ

**పాల్వంచ, నవంబర్ 28 – ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అవగాహన కల్పిసూనత ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. తమ విద్యార్థులకు సేఫ్ ఆన్ రోడ్స్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

**కొత్తగూడెం, నవంబర్ 28 – ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధుల కోసం సింగరేణి క్లరికల్, సెక్రటేరియల్ ఉదోనయగులను నియమించడం జరిగింది. 30వ తేదీన సింగరేణి వ్యాప్తంగా వేతనంతో కూడిన సెలవుగా ఆ రోజు పనిచేసిన ఉదోనయగులకు ప్లేడే రోజు చెల్లించబడే మస్టర్ చెల్లించబడుతుందని సర్క్యులర్ విడుదల చేశారు. కానీ ఆ రోజు అసెంబ్లీ ఎన్నికల విధులకు హాజరు అవుతున్న ఉద్యోగులకు ఏ విధమైన మస్టర్ ఇసానతరో స్పష్టత లేక ఈ విషయంపై గందరగోళం నెలకొని ఉంది. జేబీసీసీఐ మెంబర్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్ మంగళవారం జీఎం పర్సనల్ హనుమంతరావు, బసవయ్యలను కలిసి మాట్లాడారు. డ్యూటీ చేసే ఉద్యోగులకు ప్లేడే మస్టర్ ఇవ్వాల్సిందిగా, మరుసటి రోజు 1వ తేదీన తెలంగాణ గవర్నమెంట్ కరీంనగర్ జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే టీచర్లు, లెక్చరర్లకు ఇచ్చినట్లుగా స్పెసల్ కాజువల్ లీవ్ ఇవ్వాలినసందిగా కోరారు. దీనికి జీఎం సానుకూలంగా స్పందిస్తూ యాజమాన్యం తప్పకుండా అసెంబ్లీ ఎన్నికల్లో డ్యూటీలు నిర్వహించే సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.

## ధన్బాద్ పంచాయతీలో ఇంటింటి ప్రచారం



**చుంచుపల్లి, నవంబర్ 28 – ప్రభాతవార్త:** మండలంలోని ధన్బాద్ పంచాయతీలోని 5 ఇంక్లైన్, మాయాబజార్ ప్రాంతాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓట్లు వేసి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సర్పంచ్ బానోత్ రాందాస్, ఉప సర్పంచ్ భూక్యా రవి, వార్డు మెంబర్లు కర్రి అపర్ణ, సరిత, శ్రీజ, హీరామణి, పూల రవీందర్, పిచ్చేటి శ్రీకాంత్, మారపల్లి హరిబాబు, జరిపిటి చిన్ని, కర్రి శేఖర్, కొమరెల్లి అనీల్, నునావత్ రమేష్, అరికె మంగమ్మ, బైపెల్లి సుభద్ర, పిల్లి శ్రీకాంత్, బిలిపిలి నరేష్, వెంకన్న, నర్సి, రాములు, కొప్పిశెట్టి బాబ్జి, రాజేష్, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, చిరంజీవి, రమాకాంత్, ప్రభాకర్, శ్రీను, శేఖర్, భరత్‌లు పాల్గొన్నారు.

## వనమా గెలుపు కోసం ప్రచారం

**కొత్తగూడెం, నవంబర్ 28 – ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీ, పీవీకే 5, జీఎం కార్యాలయం వద్ద టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం వనమా గెలుపు కోసం ప్రచారం చేశారు. ఓటర్లైన ఉద్యోగులు, అధికారులను కలుసుకొని కారు గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కులు కాపాడబడాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని తద్వారా వనమా ఎమ్మెల్యేగా గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, చిలక రాజయ్య, సాగర్, సకినాల సమ్మయ్య, చిరంజీవి, రమాకాంత్, రాజశేఖర్, పోశం శ్రీను, ప్రభాకర్, భరత్, కవిరాజు, రెహమాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఈనెల 30వ తేదీ వరకు మద్యం షాపులు బంద్

**కొత్తగూడెం, నవంబర్ 28 – ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు డిపోలు మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి 30వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మూసిఉంచడం జరుగుతుందని జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారని, ప్రజలు ఏమైనా ఫిర్యాదులు ఉంటే జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 08744-242464 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

## ఓటర్లందరూ నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి: సీఐ


**పాల్వంచ క్రైం, నవంబర్ 28 – ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు 2023 నేపద్యంలో ఓటర్లందరూ నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపద్యంలో 28వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 30వ తేదీ ఎన్నికలు ముగిసేంత వరకు డ్రై డేస్‌గా ప్రకటించడమైందని, ఈ నేపద్యంలోనే బార్లు వైన్‌షాపులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం అమ్మకాలు జరపవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్‌శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడమైందని, మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని, ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎటువంటి చర్యలకు పాల్పడవద్దని హితవు పలికారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఎటువంటి ప్రచారాలు, ర్యాలీలు చేయవద్దని తెలిపారు. నలుగురు కంటే ఎక్కువ గుమికూడ వదనదని, ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాల్వంచ సీఐ వినయ్ కుమార్ - 8712682048, పాల్వంచ టౌన్ ఎస్సై రాము - 8712682050, పాల్వంచ రూరల్ ఎస్సై జంపాల కార్తీక్ - 8712682053 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అంగరంగ వైభవంగా పడిపూజ

**నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త**

కార్తీకమాసం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంక్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవంలో మహా అన్నదాన కార్యక్రమంలో 12వ రోజు కొనసాగింపులో కార్తీకమాస శుభ సందర్భంగా రాత్రి సమయంలో పడిపూజ ప్రారంభించారు.

## వైన్స్‌షాపులను సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు



**నల్లబెల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మూడు బ్రాండి షాపులను ఎక్సైజ్ అధికారులు రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశానుసారం మంగళవారం సీజ్ చేశారు. తాళాలు వేసిన అనంతరం వాటిపై గుడ్డతో ఏర్పాటు చేసిన సీల్ వేసినట్లు ఎక్సైజ్ అధికారులు జిల్లా టాస్క్‌ఫోర్సు సీఐ రమేష్ చందర్ నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రాండి షాపులు పునర్‌ప్రారంభం 30వ తేది ఎన్నికలు పూర్తయిన అనంతరం సాయంత్రం ఆరు గంటల తర్వాత ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సదానందం, శ్రీనివాస్, జగదీష్, రాజమౌళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన ప్రచార రథాలు

**నల్లబెల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త**

గత 20రోజుల నుండి మండల కేంద్రంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పార్టీల ప్రచార రథాలు, డీజే సౌండ్లు మైకుల మోతతో సాయంత్రం 10గంటల వరకు హోరెత్తాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 30న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే తరుణంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారానికి తెరపడింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రచారానికి తెరపడటంతో గ్రామాలలో ప్రచార రథాల మైకులు మూగబోయి ప్రశాంత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ నైనాల నగేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో 18 సంవత్సరాలు పైబడి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి వ్యక్తి నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు ఎదురైనా పోలీసులకు సమాచారం అందించాలని వీటతో పాటు అలజడి సృష్టించే వ్యక్తులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

**కొత్తగూడెం స్పోర్ట్స్, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థి పతకాలు సాధించాడు. మండలంలోని ధన్బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఛత్రపతి నాథ్ ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు జరిగిన తెలంగాణ స్టేట్ లెవల్ స్విమ్మింగ్ పోటీల్లో మూడు కాంస్య పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, కోచ్‌లు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 28 – ప్రభాతవార్త:** ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నుంచి రైల్వే స్టేషన్ వరకు మంగళవారం రాత్రి ఫ్లాగ్ మార్చ్‌ను పోలీసులు నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్, సివిల్, ఐటీబీపీ, ఆర్‌పీఎఫ్, టీఎస్ఎస్‌పీ పోలీసు బలగాలతో భారీ ర్యాలీ చేశారు.



# విద్య ద్వారా వ్యవస్థ నిర్మాణం

**- కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :

విద్య ద్వారా వ్యవస్థ నిర్మాణం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వ విద్యాలయ బీసీసెల్ ఆధ్వర్యంలో సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా జ్యోతి బా పూలే 133వ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యాలయ బీసీసెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహనీయుల సంస్కరణలు, దాని ద్వారా వచ్చిన మార్పుల ఆచరణ తగ్గిందని వాపోయారు. వారు దూరదృష్టితో చూపిన సంస్కరణలు, హక్కుల సాధన, విచక్షణారహితంగా ఉండాలి అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో ప్రగతి శీలత, హేతుబద్ధత, విచక్షణ అవసరం అన్నారు. వారు చేసిన పని గంటలు తద్వారా వచ్చిన కాంట్రిబ్యూషన్ తెలుసుకోవాలని అన్నారు. న్యాక్ ఎ+ గ్రేడ్ యూనివర్సిటీని కాపాడుకుందాం అన్నారు. విశ్రాంత విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య కె.మురళీమనోహర్ ఈసందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానవంతం కాని దేశం అభివృద్ధి చెందదు అన్నారు. దేశంలో ఇంకా నిరక్షరాస్యత ఉందన్నారు. సామాజిక సంస్కరణ ఇంటివద్దనే ప్రారంభం కావాలని అన్నారు. అందుకు జ్యోతిబాపూలే ఆదర్శం అన్నారు. చరిత్ర కనుమరగుతు అవుతుందన్నారు. వర్గ, వర్ణ విచక్షణ కొనసాగుతుందన్నారు. వ్యవస్థ మార్పు విద్య ద్వారానే సాధ్యం అన్నారు. అంతకుముందు దూరవిద్య ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆరుకాళ్ల గొర్రెపిల్ల జననం

రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :



ప్రతీ జంతువుకు నాలుగు కాళ్లు ఉండడం సహజం.. కానీ ఓ గొర్రెకు ఆరుకాళ్లతో గొర్రె పుట్టిన సంఘటన మండలంలోని శివాజీనగర్‌లో మంగళవారం జరిగింది. గ్రామానికిచెందిన శివరాత్రి కొంరయ్య గొర్లమందలోని ఓ గొర్రెకు వింత గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి వింత గొర్రెపిల్లను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. సంఘటన స్థలానికి వచ్చిన కొందరు ప్రజలు సహజంగా ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని, ఇదికూడా అందులో ఒక భాగమని తెలిపారు.

# సామాజిక విప్లవకారుడు పూలే

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :



సామాజిక రుగ్మతలపై పోరాడి సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలహక్కులకోసం పాటు పడిన మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ అభిప్రాయం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ తిరునహరి శేషు ఆధ్వర్యంలో జరిగిన పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ అంటరానితనం బాల్యవివాహాలు కులవ్యవస్థ నిర్మూలన కోసం మహిళల హక్కుల కోసం వితంతు పునర్వివాహాల కోసం శూద్రులు అతి శూద్రులకు విద్యనేర్పించడానికి పాఠశాలలను ఏర్పాటుచేసిన సామాజిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. విద్య లేకపోవడమే అన్ని అనర్థాలకు మూలమని, సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి పూలే దంపతులు చేసిన కృషి మరువలేనిదని అభిప్రాయపడ్డారు. సామాజిక సంస్కరణల కోసం జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని పూలే బాటలో పయనించాల్సిన అవసరం ఉందని డాక్టర్ మంద శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ పుల్లారమేష్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చింత ప్రవీణ్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీలో చేర్చాలి

బచ్చన్నపేట, నవంబరు 28 ప్రభాతవార్త :

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చే వారికే వడ్డెర కులస్తుల పూరిస్థాయి మద్దతు ఉంటుందని సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వారి సంక్షేమంకోసం పనిచేసే వారికే మద్దతు ఇస్తామని తెలిపారు. అదేవిధంగా ఎస్టీ జాబితాలో చేర్చేవరకు పోరాడుతామన్నారు. సమావేశంలో దండుగుల వెంకటేష్, కులపెద్దలు పాల్గొన్నారు.

# మానుకోటలో భారీ ర్యాలీ తీసిన కాంగ్రెస్

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

మానుకోట జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వేలాదిమందితో మంగళవారం భారిప్రదర్శన చేసింది.మానుకోట పట్టణంలోనే 70వేల వరకు ఓట్లుఉండటంతో ప్రత్యేకంగా కేంద్రీకరించి చివరిరోజైన మంగళవారం ఉదయం10గంటల నుండి సాయంత్రం 3గంటలవరకు సాగింది .బస్టాండ్ సెంటర్‌నుండి రైల్వేస్టేషన్ మీదుగా అండర్ రైల్వేబ్రిడ్జినుండి నెహ్రూసెంటర్ యంఆర్‌ఓ కార్యాలయం నుండి మార్కెట్ నుండి కాంగ్రెస్ కార్యాలయం వరకు సాగిన ఈ ప్రదర్శనలో కార్యకర్తలు ఉత్సవహంగా పాల్గొనటంతో పాటు జై సోనియమ్మజైకాంగ్రెస్, మార్పురావాలి కాంగ్రెస్‌రావాలి అనేనినాదాల మధ్య వేలాది మందితో ప్రదర్శన చెయ్యగా మానుకోట ఎమ్మేల్యేఅభ్యర్థిగా పోటీచేస్తున్న మురళీనాయక్‌పట్టణ ప్రజలకు అబివాదం చేస్తూ పట్టణంఅంతా కలియతిరిగారు.ఈ ర్యాలీలో జిల్లాలోని అరుమండలాలోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.మొత్తాని చివరిరోజు ఒక విధంగా పట్టణ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం చేసిన ప్రదర్శన కొంతమేరకు అనుకూలించిందనే చెప్పుకోవాలి .అట్లనే బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మేల్యేఅభ్యర్ధి శంకర్ నాయక్ అధ్వర్యంలో కూడా వేలాది మందితో పట్టణంలో ర్యాలీ చేశారు ఈ ర్యాలీలో శంకర్‌నాయక్‌తో పాటు మంత్రి సత్యవతి రాథోడ్,మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డిలు పాల్గోని ప్రజలకు అబివాదం చేశారు. బిజెపి అధ్యర్యంలో కూడా పట్టణంలో ర్యాలీ చేపట్టారు ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకట్టుకోవడం కోసం చివరి రోజు చేసి బారి ప్రదర్శన ఏ పార్టీకి మేలు జరుతుందోగాని తమ సత్తాను చాటుకున్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**- వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు**




ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :

ప్రపంచాన్ని గడగడలాడించిన ఎయిడ్స్ అంటురోగంపై విద్యార్థులకు అవగాహన పెంపొందించుకోవాలని హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. డిసెంబరు 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కలిగే విధంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 1వ తేదీన బహుమతులను అందచేస్తామన్నారు. సమాజంలో ఎయిడ్స్ సోకే విధానాన్ని అప్రమత్తంతో ఉండాలని, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్‌తోపాటు రెండువందలమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 30న వేతనంతో కూడిన సెలవుదినం

మహబూబాబాద్,నవంబర్28,ప్రభాతవార్త

ఈ నెల 30న తెలంగాణరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాష్ట్ర కార్మికశాఖ వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించిందని జిల్లా కార్మికశాఖ సహాయక కార్మిక కమిషనర్ పి.జగదీష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలు, ప్రైవేట్ వాణిజ్య సంస్థలు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వేతనాలతో కూడిన సెలవు రోజు అయినందున కార్మికులు, ఉద్యోగులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# సామాజిక రుగ్మతల నివారణకు విద్య అనివార్యం

**-దేశబోయిన వెంకన్న**

మహబూబాబాద్‌రూరల్,నవంబర్28,ప్రభాతవార్త



దేశంలో సామాజిక రుగ్మతల నివారణకు విద్య అనివార్యమని మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, గుగులోతు సత్యశంకర్‌లు అన్నారు. మంగళవారం మహత్మ జ్యోతిబాపులే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహత్మ జ్యోతిబాపులే విస్తృతంగా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నాయకునిగా పనిచేశారని అన్నారు. అగ్రవర్ణ బ్రహ్మణులకు ఎవరూ లోబడి ఉండరాదని నిక్కచ్చిగా తెలియజేసిన మహనీయుడు జ్యోతి బుపులే అన్నారు. బాలికల కోసం, అట్టడుగు వర్గాల కోసం మొట్టమొదటగా పాఠశాలలను స్థాపించి అందరికి విద్యను అందించిన మహనీయుడని కొనియాడారు. అబాగ్యుల, పిల్లల కోసం మొట్టమొదటిగా అనాథ్రశమాన్ని స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులందరు విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిద్దోజు కవిత, శేఖర్, జనార్ధన్, బాలాష్టి రమేష్, బాలాజీ, యుగేందర్, శ్రీనివాస్, ఉస్మాన్, అరుణ, షమీమ్, అమనగల్, బలరాంతండా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, నరేష్, జి.నరేష్, జి.జ్యోతి పాల్గొన్నారు.

# పాలేరు ప్రజలు మరొక్కసారి ఆశీర్వదించండి

**-పాలేరు అసెంబ్లీ బిఆర్ఎస్**

**అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడి**





**నేలకొండపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:** పేద ప్రజలకు సేవ చేసేందుకు మీరందరూ మరొక్కసారి తనను ఆశీర్వదించాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. మంగళవారం ముజ్జుగూడెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచేది బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రజలు అవకాశం ఇవ్వాలని ఆయన చెప్పారు. గులాబి జండా నిరుపేదలకు అండగా నిలిచిందని ఆయన చెప్పారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేసారని ఆయన చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని, ఈ ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంను మరింతగా అభివృద్ధి చేసే అవకాశంను ప్రజలు తనకు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మంగాపురంతండా సర్పంచ్ భూక్యా సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మండడి రాజేష్, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, స్థానిక పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, యాతాకుల భాస్కర్, కాసాని నాగేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహారావు, ఎస్.కె. హుస్సేన్, రవి, ఖాజామొయినుద్దీన్, కుండా శ్రీనివాసరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, కుక్కల సామేలు, వేణునాధం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యత

**-పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :** అన్ని మతాలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యత ఇస్తున్నారని క్రైస్తవుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేసినట్లు పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గం ఫాస్టర్స్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత ఆయన ఫాస్టర్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.





## పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగాకు టీడీఏస్ మద్దతు

పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావుకు తెలంగాణ దళిత సమితి(టీడీఏస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పప్పుల సుధాకర్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళిత, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేసిన రేగా కాంతారావుకు మా పూర్తి మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అన్ని సమాజిక వర్గాలకు పినపాక నియోజకవర్గంలో భవనాలు ఏర్పాటుకు కృషి చేసి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిధులు మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వంగలపూడి శ్రీను, పి.మణిబాబు, ప్రణయ్‌కుమార్, బాబూరావులు పాల్గొన్నారు.

## పినపాక ఏజెన్సీలో పటిష్ట భద్రత ఏర్పాట్లు

**-ఎన్నికల విధుల్లో 500 మంది పోలీసు సిబ్బంది**

**-9 కంపెనీల కేంద్ర బలగాలు**

**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :** ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన మంగళవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా 500 మంది సిబ్బందితోపాటు 9 కంపెనీల కేంద్ర బలగాలు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు అధనపు బలగాల ద్వారా భద్రత ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి మండలంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉంటుందన్నారు. ప్రతి రూట్‌లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో ఇతర డిపార్టుమెంట్ల నుండి 147 మంది హోం గార్డులు 97 మంది, సివిల్ పోలీసులు 96 మందితోపాటు ఏడుగురు సీఐలు, 12 మంది ఎస్సైలు, 50 మంది ఏఎస్సైలు, ఒక్క డీఎస్పీ పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. 25 రూట్లు ఉన్నాయని, 120 నక్సల్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లు, మరో 124 సాధారణ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఆయన తెలిపారు.



# గులాబీ దండుతో దద్దరిల్లిన గూడెం

- భారీ బైక్ ర్యాలీ... గులాబీ జెండాలలో కలకల
- విద్యానగర్ నుంచి పెద్దమ్మగుడి వరకు సాగిన ర్యాలీ
- 15 వేల మందితో ఆరు గంటలపాటు సందడే సందడి



**కొత్తగూడెం, నవంబర్ 28-ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. మంగళవారం చివరి రోజు కావడంతో కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నియోజకవర్గంలోని విద్యానగర్ కాలనీ బైపాస్ క్రాస్‌రోడ్ నుంచి ప్రారంభమైంది. విద్యానగర్‌కాలనీ, పోస్టాఫీస్ సెంటర్, సూపర్‌బజార్ సెంటర్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి మీదుగా ఇల్లెందు క్రాస్‌రోడ్, నవభారత్, పాల్వంచ పెద్దమ్మగుడి వరకు కొనసాగింది. ఈ ర్యాలీ సందర్భంగా నియోజకవర్గంలోని 21వ జాతీయ రహదారి గులాబీ దండుతో దద్దరిల్లింది. నియోజకవర్గంలోని ప్రధాన రహదారి మొతతం గులాబీ జెండాలతో గులాబీ మయమైంది. ప్రధాన సెంటర్లలో గులాబీ శ్రేణుల నృత్యాలు, డప్పు వాయిద్యాలతో సందడివాతావరణం నెలకొంది. ప్రచారం ముగింపు చివరిరోజు ఎక్కడ చూసినా గులాబీ కండువాలు, జెండాలు దర్శనమిచ్చాయి. ర్యాలీ సందర్భంగా ప్రధాన సెంటర్లతో రహదారి పొడవున వనమా అభిమానులు, వనమాకు అభివాదం చేయడంతో పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

## పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ బైక్ ర్యాలీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అభ్యర్థి పువ్వాడతో కలిసి బైక్ ర్యాలీలో ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ళను కవర్ చేసేలా బైక్ ర్యాలీ నిర్వహించారు. జై పువ్వాడ, జైజై అజయన్న అంటూ యువత నినాదాలతో ఖమ్మం నగరం హోరెత్తింది. 3వేల బండ్లతో ర్యాలీలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ భారీ బైక్ ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జెడ్పీ సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్, ముస్తఫా నగర్, చర్చ్ కాంపౌండ్, ప్రకాష్ నగర్, గాంధీ చౌక్, శివాలయం రోడ్, జూబ్లీ క్లబ్, బస్ డిపో రోడ్, రాపర్తి నగర్, ఆర్డిఓ ఆఫీస్, గట్టయ్య సెంటర్, ఎన్టీఆర్ మార్గ్, అర్బన్ పోలీస్ స్టేషన్ మీదుగా మమత ఆసుపత్రికి చేరుకుని ముగిసింది. ఈ బైక్ ర్యాలీలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ దోరెపల్లి శ్వేత, నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్జేసీ కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, జహీర్ అలీ, పల్లా రాజశేఖర్, అమరగాని వెంకన్న, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణా, మెంతుల శ్రీశైలం, కొదాటి గిరి, కార్పొరేటర్లు, నాయకులు, యువత పాల్గొన్నారు.

# కూనంనేని గెలుపు ఖాయం : పోట్ల

**చుంచుపల్లి, నవంబర్ 28 – ప్రభాతవార్త:**
ఈ నెల 30వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని సాంబశివరావు మచ్చలేని మనిషి అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ఎంఎల్, టీడీపీ, టీజేఎస్, ప్రజాపంథా బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకత్వం అహర్నిశలు కృషి చేసి ఆయన గెలుపునకు బాటలు వేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అనర్నారు. నాటి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటి అమలులో విఫలమైందని అన్నారు. నియోజకవర్గంలో



కాంగ్రెస్ సీటును అభ్యర్థించడంతో అధిష్టానం సీపీఐ వైపు మొగ్గుచూపగా కిందిస్థాయి కార్యకర్తలు కొంత నిరాశకు గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ అందరినీ సమాలోచన చేసి సమన్వయంతో సీపీఐకి మద్దతు ఇచ్చి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం ప్రచారాలు నిర్వహించామన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో రానుంది కాంనరగెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ సమావేశంలో దయానంద్, బాలశౌరి, ధర్మారావు, రజియా బేగం, మౌలానా, సీపీఐ నాయకులు వాసిరెడ్డి మురళి, దళిత సంఘాల నాయకులు పూసపాటి శ్రీను, మందా హనుమంతు, ఆంతోటి నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కాంగ్రెస్ మయం

**-పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ**

**-భారీగా తరలిన ప్రజానీకం**

**-ఆకట్టుకున్న గిరిజన నృత్యాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణమంతా కాంగ్రెస్ మయమైంది. కాంగ్రెస్ విజయాన్ని కోరుతూ భద్రాచలంలో మంగళవారం నిర్వహించారు. గిరిజన సాంప్రదాయాల నృత్యాల నడుమ, భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో సాగిన ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య పుణ్యక్షేత్ర వాసులకు అభివాదం తెలుపుతూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రారంభమైన కాంగ్రెస్ ప్రదర్శన పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఉదయ భాస్కర్ సెంటర్, సూపర్ బజార్ సెంటర్, రామాలయం సెంటర్, తాతగుడి సెంటర్, మార్కెట్ రోడ్, ఐటీడీ రోడ్డు మీదుగా సాగింది. ప్రదర్శన ఆధ్యాంతం స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు తమ తమ ఇల్లు, దుకాణాల నుంచి బయటకు వచ్చి ప్రదర్శనను తిలకించి, తమ మద్దతును తెలిపారు. జై కాంగ్రెస్, జై పొదెం అంటూ దిక్కులు పిక్కటిల్లేల కాంగ్రెస్ శ్రేణులు చేసిన



నినాదాలతో భద్రాద్రి పురవీధులు మారు మ్రోగాయి. మూడు రంగుల కాంగ్రెస్ జెండాలను, కాంగ్రెస్ బెలూన్లను, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పట్టుకొని ప్రదర్శనలో పాల్గొనడంతో అవి స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**-మరోమారు నన్ను ఆశీర్వదించండి: పొదెం వీరయ్య**

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు ఈ ప్రాంత ప్రజలు మరోమారు ఓటేసి, అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచచేలా ప్రజలు ఆశీర్వదించాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారు. కాంగ్రెస్ ర్యాలీ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, ఇక్కడ కాంగ్రెస్‌ని గెలిపించుకోవడం ద్వారా, ఈ ప్రాంత అభివృద్ధిలో అందరం భాగస్వాములం అవుదాం అని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రమంత్రి కొవ్వాసి లక్మా, ఉభయ ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర నేత బెల్లం నాయక్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, పట్టణ యూత్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్, చింతిరాల సుధీర్, రాసమల్ల రాము, తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్‌కే.అజీమ్, కుంచాల రాజారామ్, సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో పోలింగ్ ఏర్పాట్లు

**-ఓటర్లు 1,98,402 మంది**

**-పోలింగ్ కేంద్రాలు 244**

**-నేడు పోలింగ్ సామాగ్రి పంపిణీ**

**-పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :**
ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహణకు అవసరమై అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పినపాక రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్ వద్ద ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నాని అన్నారు. పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉన్నారని ఇందుకోసం 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల 220 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మరో 124 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 25 రూట్లు ఉన్నాయని, 120 వెట్ కాస్టింగ్ ఏర్పాటుతోపాటు 84 సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. ఎన్నికల



సామాగ్రి ఏడు మండలాలకు తరలించేందుకు 50 బస్సులతో పాటు మరొకొన్ని వాహనాలు సిద్ధం ఉంచామన్నారు. ఈ నెల 29న ఉదయం 5 గంటల నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రారంభిస్తామన్నారు. సుమారు 3వేల మందికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల విధుల్లో సుమారు 1500 మందికిపైగా ఉంటారన్నారు. పీవో, ఏపీవో, ఓపీవోలతోపాటు మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ ఆఫీసర్లు, పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొంటారని ఆయన తెలిపారు.






## ఈ నియోజకవర్గంతో 45 సంవత్సరాల అనుభవం...

**- ప్రచారంలో ముందంజ**

**- ప్రజా మనసులో కూనంనేని**

**కొత్తగూడెం, నవంబర్ 28 – ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ, ఎంఎల్ ప్రజాపంథా, టీజేఎస్‌లు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని పాత పాల్వంచ, మామిడి తోట కాలనీ, అశోక్‌నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ... గత పాలకుల చేతిలో కొత్తగూడెం ప్రజానీకం అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారనర్నారు. కార్మిక కర్షక పక్షపాతిగా సీపీఐ పార్టీ ఎల్లప్పుడు నియోజకవర్గంలో మీకు అండగా ఉంటుందని అన్నారు. కొత్తగూడెం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఇంటి స్థలాలు, ఇళ్లు నిర్మించడంలో గత 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో సీపీఐ పార్టీని ముందంజలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో బరిలో నిలిచానని అనానరు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు ఆశాజనకమని, కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. గతంలో కొత్తగూడెంలో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తాను నియోజకవర్గానికి ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకొచ్చానన్నారు. ఆనాటి పథకాలను ఈ నాటి నాయకులు చేస్తూ వారేదో కొత్తగా అబివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అనానరు. జలగం వెంకట్రావ్, వనమా వెంకటేశ్వరరావును ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కాంగ్రెస్ బలపర్చిన తనను కంకికొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగా సీతారాములు, గుంటి జగన్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఓటరులో చైతన్యం పెంచేందుకే ఫ్లాగ్ మార్చ్

**భద్రాచలం, ప్రభాతవార్త:**
మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలో ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా, వారిలో మనో ధైర్యం నింపేందుకు భద్రాచలం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, 141 బెటాలియన్‌కి చెందిన సీఆర్‌పీఎఫ్ బలగాలతో మంగళవారం భద్రాచలం ఫ్లాగ్ మార్చ్




నిర్వహించారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్ మాట్లాడుతూ.. ప్రజల్లో చైతన్యం నింపి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మావోయిస్టులు, ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నందున, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ ఎన్నిక ప్రక్రియ పట్ల విశ్వాసం, నైతికతను పెంచుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కచ్చితంగా మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుందని, పోలింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, ఎన్నిక ప్రక్రియ పట్ల సానుకూల సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు మధుప్రసాద్, పివిఎన్ రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, అదనపు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోమ్ గార్డులు పాల్గొన్నారు.




## అభ్యర్థుల ఖర్చుల రిజిస్టర్ల పరిశీలన



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :** ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో భాగంగా మంగళవారం మణుగూరు ఆర్వో కార్యాలయంలో పినపాక నియోజకవర్గం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల ఖర్చుల వివరాల రిజిస్టర్లను ఎన్నికల ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ అజయ్‌లాల్‌చంద్ సోనేజీ రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన ఆర్వో కార్యాలయం మణుగూరు నందు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌తో కలిసి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన అప్పటి నుండి ఇప్పటి వరకు ఖర్చు చేసిన వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఏఆర్వో రాఘవరెడ్డి, ఎక్స్పెండేచర్ టీమ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పోలీసు కవాతు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 28 :** ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మణుగూరు పట్టణంలో మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో పోలీసు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు మణుగూరు డీఎస్పీ తెలిపారు. తొలుత మేము ఉన్నాం మీ స్వేచ్ఛాయుత ఓటు కోసం అంటూ సురక్షితమైన స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికలు అందరం కలిసి నిర్వహిద్దామని మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ నుండి సురక్షా బస్టాండ్ వరకు ప్రధాన కూడలిల నుండి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమాకాంత్, ఎస్సైలు శ్రీనివాస్, రాజేష్‌కుమార్, ఏఆర్వో రాఘవరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించి ఆర్‌డీఎఫ్ విద్యార్థి



**పర్వతగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త** వరల్డ్ పునకోసి చోటాఖాన్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు గోవాలో 18 నవంబర్ నుండి 23 వరకు ఆలిండియా కరాటే ఛాంపి యన్ షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 585 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ పోటీలలో ఆర్డీఎఫ్ వనిత అచ్యుతాపాయ విద్యాలయ జూనియర్ కళాశాలలో ఎంపిసి రెండో సంవత్సరం చదువుతున్న గట్ల మనుశ్రీ కరాటే కటాస్ విభాగంలో గోల్డ్‌మెడల్, స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, అదేవిధంగా గ్రాండ్ చాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ.జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్‌రాజు, ఏవో యాకాంబ్రం, శ్రీలత, శ్రీరామమూర్తి, మధూకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్, అశోక్, అనిల్, నాగరాజు, మౌనిక, కమలేష్, మహేష్‌లు, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన ఎర్రబెల్లి



**రాయపర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కను కుల్ల వెంకటయ్య, కొండ సం తోష్, కొండ రమేష్, కొండేటి సాయిలు, కొండ నాగయ్య, నాయిని రమేష్, కొలిపాక శ్రీను, బలగం బిక్షం కాంగ్రెస్ పార్టీని వీడి మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎనగందుల యాకనారాయణ పాల్గొన్నారు.

## బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావుపూలే

**రాయపర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త** బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి దాత మహాత్మజ్యోతిరావుపూలే అని దళితరత్న ఐత యాకయ్య అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో అంబేద్కర్ బాబుజగ్జీవన్‌రావ్ మహాత్మజ్యోతిరావుపూలే సావిత్రిబాయిపూలే, కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మజ్యోతిరావుపూలే చిత్రపటానికి దళితరత్న ఐత యాకయ్య, దళితరత్న అవార్డు గ్రహిత ఐత మల్లేష్‌తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు.



## ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి

-మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్




**అశ్వాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త.** రేపు జరిగే సార్వత్రిక ఎన్నికలలో మండల ప్రజలు తమ ఓటుహక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని సీఐ రవీందర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతతను చెడగొట్టే వారిపట్ల పోలీస్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల కమీషన్ నియమనిబంధనలను పాటిస్తూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో ఎలాంటి అల్లర్లు ఘర్షణలు జరిగినా వెంటనే తమకు సమాచారం అందజేయాలని కోరారు. ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో ఎస్సైలు సురేష్ తిరుపతిరావు సీఐఎస్‌ఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రభావితంచేసే ఇతరవ్యక్తులు ఉండరాదు

**అశ్వాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త.**



ఈ నెల30న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రభావితంచేసే వ్యక్తులు గ్రామాల్లో ఉండరాదని సీఐ రవీందర్ తెలిపారు. మంగళవారం ఆయన విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఎన్నికల నియమావళిలో భాగంగా 48గంటల ముందు మంగళవారం సాయంత్రం నాలుగు గంటలనుండి ప్రచారాలు నిలిపివేయాలని మైకులు లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని నియోజకవర్గానికి చెందిన వ్యక్తులు కాకుండా ఓటర్లను ప్రభావితంచేసే వేరే నియోజకవర్గాల వ్యక్తులు వెళ్ళిపోవాలని వైన్ షాపులు మూసివేయాలని ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలియజేశారు.

## నేటి నుండి 144 సెక్షన్ అమలు

-ఏటూరునాగారం సీఐ మండల రాజు

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు -2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం సాయంత్రం 4 గంటల తరువాత నుండి, డిశంబర్ 1 తేదీ సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ములుగు జిల్లా ఎన్నికల అధికారి, ములుగు జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ) ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం సీఐ మండల రాజు మాట్లాడుతూ .. ఏటూరునాగారం సర్కిల్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించ వద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ది సాధ్యం

**నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త** బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్న కట్ల పద్మ, కట్ల ప్రశాంత్, కట్ల సంతోష్ గులాబీ దళ కుటుంబంలోకి స్వాగతం పలికారు.

## పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : పులిగండ్ల

ఇల్లందు,అర్బన్,నవంబర28, ప్రబాతవార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాలో జ్యోతిరావ్ పూలే 133వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ మంగళవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలో నిర్వహించిన అయన వర్థింతి వేడుకల కార్యక్రమంలో సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగండ్ల మాధవ్‌రావు పాల్గొని పూలే చిత్రపటానికిపూల మాల వేసి నివాళిలర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ,అధునిక భారతదేశంలో పూలే చేసిన ఉద్యమాలు సంస్కరణలు,పోరాటాలు,నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పాఠశాల దశలోనే ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రలను పాఠ్యాంశంలో చేర్చాలని నేటిపాలకులను కోరాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బి శేఖర్,వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ,కిరన్ కుమార్,చంచు రత్నయ్య,ఇంద్రాని,రాజుడాక్టర్



రమేష్,సురేందర్,ఎం రాజు తదిలరు పాల్గొన్నారు.

# ష్..గప్‌చుప్..ముగిసిన ప్రచారం

**-చివరి రోజు హోరెత్తిన ప్రచారహోరు -ఇక డబ్బుల పంపిణీ...రహస్య ప్రచారాలు-చివరిగా అసమ్మతులను బుజ్జగించే ప్రయత్నాలు**

**-నియోజకవర్గంలో హస్తం..కారు మధ్యే పోటాపోటీ -ఎరులైపారనున్న మద్యం..డబ్బుల పంపిణీ**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఎన్నికల ప్రచారానికి ముగిసింది..హోరెత్తిన మైకులు మూగబోయాయి..డప్పులు ఇంటింటి ప్రచారాలకు తెరపడింది..ఇక ష్..గప్‌చుప్ అంటూ ముఖ్యంగా హస్తం..కారు పార్టీల నేతలు తమదైన శైలిలో రహస్య ప్రచారాలకు తెరలేపారు..ఇన్ని రోజులు బాహాటంగా ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్నప్పటికీ ఇక ఆ అవకాశం ముగియడంతో తమ పార్టీకే ఓటు వేయాలంటూ నేరుగా పార్టీకి వ్యతిరేకంగా ఉన్న అసమ్మతి నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. అంతే కాదు ఇన్ని రోజులు ఓటుకు నోటు అనేవి మాటలకే పరిమితమైనా ఇక అవినిజమయ్యే సమయం ఆసన్నమైంది..ఇప్పటికే వార్డుల వారీగా..గ్రామాల వారీగా పంపిణీలు మొదలెట్టినప్పటికీ ఒక పార్టీకి చెందిన వారే ముందస్తు చెల్లింపులు పూర్తికావడం గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న పార్టీ మాత్రం డబ్బులు అందలేదంటూ కాస్త క్యాడర్‌లో ఆందోళనలకు తెరలేపారు..ఏది ఏమైనా మంగళవారం, బుధవారం తెల్లవారుజాము వరకు పూర్తిస్థాయిలో ప్రత్యర్థి పార్టీ కంటే ఒక మెట్టు ఎక్కువగా ఉండాలనే ఉద్దేశ్యంతో డబ్బులు పంచేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇటు ఓటర్లు సైతం ప్రధాన పార్టీ ప్రత్యర్థి పార్టీకంటే ఎక్కువగానే ఓటుకు నోటు చెల్లిస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. డబ్బుల పంపిణీకి సంబంధించి ఇప్పటికే ప్రత్యేక బృందాలు





ప్రణాళికలను రూపొందించుకోవడంతోపాటు రూట్‌మ్యాప్‌ను సైతం నిర్ధేశించుకుని మరీ రంగంలోకి దిగనున్నారు. ప్రత్యర్థి పార్టీ ఓటుకు రూ.వెయ్యి చెల్లిస్తే..ప్రధాన పార్టీ మాత్రం రూ.1500వందల నుంచి రూ.2వేల వరకు చెల్లించేందుకు సిద్ధమైనట్లు ఆపార్టీ నాయకులే బాహాటంగా మాట్లాడుకోవడం చెప్పుకోదగ్గ విషయం. ఓటుకు నోటు అనే అంశంపై బాహాటంగానే చర్చలు జరుగుతున్నా ఇప్పటికే కొన్ని పార్టీలు పంపకాలు సైతం పూర్తి చేసినప్పటికీ ఎన్నికల అధికారులు మాత్రం నిలువరించడంలో వారిని పట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. ప్రచారం చివరి రోజు కావడంతో పట్టణంలో ప్రధాన పార్టీతో పాటుగా ప్రత్యర్థి పార్టీలు, ఇండిపెండెంట్లు తమ దైన రీతిలో ప్రచారాన్ని హోరెత్తించారు. ఇక గులాభీ పార్టీ మాత్రం గెలుపు తమదేనన్న ధీమాను వ్యక్తం చేయడం కోసం పట్టణంలోని 24వార్డులకు చెందిన ప్రజలతో భారీ ర్యాలీనే నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం.

**-ఇన్ని రోజులు ఒకెత్తు...నేడు ఒకెత్తు**

శాసన సభ ఎన్నికలకు సంబందించి



ప్రధాన, ప్రతిపక్ష పార్టీలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు ఇతర పార్టీల అభ్యర్థులు కాళ్లకు చక్రాలు కట్టుకొని మరీ నిరాటంకంగా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ ప్రచారాలను హోరెత్తించారు. ఇంత వరకు బాగానే ఉన్న మంగళవారంతో ప్రచారం ముగియడంతో ముఖ్యంగా భరీలో ఉన్నాయనుకుంటున్న ప్రధాన, ప్రతిపక్ష పార్టీలకు మాత్రం బుధవారం ఒక్కరోజు ఎంతో కీలకం కానుంది. ఒక్క రోజులో కాదు ఒక్క గంటలోనే వారు వీరు..వీరు వారుగా మారే అవకాశం లేకపోలేదని అంతే కాదు రహస్య మంతనాలు ఒప్పందాలతో ఓట్లు తారుమారయ్యే అవకాశం లేకపోలేదనే విషయం గతంలో ఎన్నోసార్లు రుజువయ్యాయనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ప్రత్యర్థి పార్టీలకు చెందిన నాయకులతో చర్చించే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనా మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారు జామువరకు జరిగే రాజకీయ చదరంగంలో ఎవ్వరు నెగ్గుతారో అనే విషయం 3వ తారీఖు వచ్చే ఫలితాలతో తేటతెల్లమవుతాయని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఉక్కు కర్మాగారంపై ఊసే ఎత్తని ప్రధాని

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మానుకోట జిల్లా పర్యటనకు వచ్చి రాష్ట్ర విభజనచట్టంలో పొందుపర్చిన బయ్యారం ఉక్కు కర్మాగారంపై నోరు విప్పకుండా యువత ఉపాధిపై ఊసే ఎత్తకుండా వచ్చి వెళ్లడం సిగ్గుచేటని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలకేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అలువాల వీరయ్యతో కలసి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తానని, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాలో రూ.15లక్షలు వేస్తామని చెప్పి తొమ్మిదేళ్లు గడిచినా ఒక్కరికి కూడా ఉద్యోగం, ఉపాధి కల్పించలేదని ఏ మోహం పెట్టుకొని మానుకోట జిల్లాలో పర్యటించారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం వివక్షత చూపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, కందాల రమేష్, లక్ష్మారెడ్డి, దుర్గయ్య, ఉప్పలయ్య, రాజశేఖర్, యాకమ్మ, ఎల్లమ్మ, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టిలోకి యువకులు చేరిక

గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మండల పరిధి పెద్దకిష్టాపురం పంచాయితీ, సీతంపేట పంచాయితీల నుండి వివిధ పార్టిల నుండి నాయకులు ఎంపిపి శివాజీచౌహన్, నాయకులు బాణోత్ రాజు ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టిలోకి చేరారు. ఈసందర్బంగా పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ వారికి గులాభికండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని పలువురు యువకులు బిఆర్ఎస్ నాయకులు గంధసిరి వీరన్న ఆద్వర్యంలో ఆయన సొంతనివాసంలో బిఆర్ఎస్ పార్టిలోకి చేరారు. బిఆర్ఎస్ పార్టి ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియనాయక్‌గతంలో మండలంలో చేసిన అభివృద్దిని చూసి ఆకర్షితులై పోలింగ్ బూత్ 190కి సంబందించిన 35మంది యువకులు బిఆర్ఎస్ పార్టిలోకి చేరినట్లు మండల పార్టి తెలిపింది. ఈసందర్బంగా పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పార్టిలో చేరిన యువకులకు గులాభికండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతు రాష్ట్రంలో హ్యాట్రిక్‌గా కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడమే కాక ఇల్లందు నియోజకవర్గంలో బాణోత్ హరిప్రియనాయక్ భారిమెజార్టితో గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రైతుసమన్వయ మండల కన్వినర్ పానుగంటి రాధాకృష్ణ, పార్టి పట్టణ అద్యక్షులు గాజుల గణేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.





## దళిత వ్యతిరేకి బిఆర్ఎస్‌ను ఇంటికి పంపించాలి : మాదిగ జేఏసీ



ఇల్లందు,అర్బన్,నవంబర28,ప్రబాతవార్త:

దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటింకి పంపించే సమయం అసన్నమైందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగ ఓటు వేయాలని మాదిగ సోదరులకు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆదూరి రవి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,దళితుడినిముఖ్యమంత్రి చేస్తాని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని,దళిత బంధు ఇస్తామని,డబుల్‌బెడ్‌రూమ్ ఇస్తామని ప్రకటించిని ముఖ్యమంత్రి కేసీఆర్‌మాట తప్పిన ఈ కేసీఆర్ గత పదేళ్ళుగా మోసం చేస్తు వచ్చాడన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకోని కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.ఇల్లందులోసైతం కాంగ్రెస్ అభ్యర్తికి సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ నాగేష్,రాంబాబు, మహేష్, రాఘవులు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : కుల సంఘాల జేఏసీ



ఇల్లందు,అర్బన్,నవంబర28, ప్రబాతవార్త:

ఎమ్మెల్యే దంపతులకు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తక్షణమే బహిరంగ క్షమాపణ చేప్పాలని కుల సంఘాల జేఏసీ నాయకులుమేకల శ్యామ్,స్వామి,ముత్యాల శ్రీను,సునిల్ భాగ్యలు డిమాండ్ చేశారు.ఈ మేరకు బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ,ఇల్లందు నియోజవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను బహిరంగంగ విమర్శించటం అయన అగ్రవర్ణఅహంకారినికి నిదర్శనమన్నారు.రాజకీయ బిక్షపెట్టి సాధరణమైన వ్యక్తిగా ఉన్న నిన్ను మున్సిపల్ చైర్మన్‌గా చేస్తే వారినే విమర్శించటమంటే తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్లే అన్నారు.పట్టణ ప్రజలు ఇలాంటి అహకారి చేరిన పార్టీకి మద్దతు ఇవ్వద్దన్నారు.ఇదిఇలా ఉండగ కుల సంఘాల జేఏసీఅధ్వర్యంలో తాము బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వనుట్లు తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీఠ

**-కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒన్న వంశవర్ధన్ రావు**

కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ 13పథకాలతో ప్రత్యేక డిక్లరేషన్ ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పెద్దపీఠ వేస్తుందని కిసాన్ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏఏ పథకాలకు అందనున్నాయో క్లుప్తంగా వారు వివరించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నాయకులు నంది శంకర్, జావీద్ ఖాన్, మంత్రి బాపు, రాజు, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాధనం లూటీకి భారీ కుట్ర

## -ప్రాజెక్ట్ అంచనా తయారీలో నయవంచన-థర్డ్ పార్టీ ఎస్టిమేషన్ అంటూ నాటకాలు

## -ప్రభాతవార్త చేతిలో సొంత నిపుణుల నియామకపు మెయిల్స్-వీరు ప్రతిపాదించిన అసలు ధర ఎంత

### ఓ పబ్లిక్‌రంగ సంస్థ నిర్వాకం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అనగనగనగా అదో పబ్లిక్‌రంగ సంస్థ. ఇందులోని కార్యకలాపాలన్నీ పారదర్శకంగా ఉండాల్సిందే. ఎందుకంటే ప్రజాప్రయోజనాలతో ముడిపడి ఉన్నట్టి విభాగమిది. ఈ సెక్టార్‌లో ఈ మధ్యన ఒక భారీ ప్రాజెక్ట్‌కి యాజమాన్యం ప్లాన్‌చేసింది. వందలకోట్ల రూపాయల వ్యవహారమాయె. ఎంత చీకటి వ్యాపారం చేయాలన్నా., కాస్తోకూస్తో "నిబంధనలు పాటిస్తున్నట్లు కనీసం నటించాలిగా". నిబంధన ఏమంటే., ఈ ప్రాజెక్ట్ ఎస్టిమేషన్ అంచనాలు ఇదే విభాగంలోని నిపుణులు లేదా నిష్ణాతులు తయారుచేయకూడదు. ఇదిగో ఇదే రూల్ వల్ల ఈ రంగంలోని పెద్దలు అస్కార్ అవార్డు దక్కేంతగా నటించారు. "థర్డ్‌పార్టీ" ఎస్టిమేషన్ అంటూ ఒక భూటకపు డాక్యుమెంట్‌ని తయారుచేసి. ,అవినీతంటే అస్సలు గిట్టని నిప్పుకణికల్లా డ్రామాకు తెరలేపారు. తాము నిబంధనలు ఖచ్చితంగా పాటించితీరతామని, అందుకనే తమవిభాగంలో నిష్ణాతులున్నా వేరొకరితో అంచనాలు తీయించామని నమ్మబలికారు. కానీ లోపల పెద్ద గూడుపుఠాణీ జరిగింది. పేరుకి థర్డ్‌పార్టీయే గానీ., గ్రంధసాంగులంతా పబ్లిక్‌సెక్టార్‌లోనివారే. ఐతే మరి దీన్నెలా రుజువు చేస్తారని అనుమానం వస్తుంది. ఖచ్చితంగా అది సాధ్యంకాని అంశమే. ఎందుకంటే ఈ ఆరోపణలకు సాక్ష్యాలుండవు. కానీ అక్రమాలకు ప్రకృతి సహకరించనప్పుడు తాడే పామయి కరుస్తుంది. ఈమెగా ప్రాజెక్ట్ కి ఎస్టిమేషన్లను ఇంటివాళ్ళే తయారుచేసేందుకు సాగిన తంతు ప్రభాతవార్త చేతికి చిక్కింది. వాళ్ళ అంతర్గత మెయిల్ వివరాలు అందాయి. అవేమిటో ఒక్కసారి పరిశీలిద్దాం.

ఓ మెయిల్ ఈ సంస్థ గుట్టు రట్టు చేసేసింది. బయటి నిపుణులతో అంచనాలను వేసినట్లు నమ్మబలికిన పెద్దలు వాళ్ళ అంతర్గత మెయిల్‌సందేశాలు బయటికి వస్తాయని బహుశా ఊహించి ఉండదు. ఆ మెసేజ్ సారాంశం ఇలా ఉన్నది. "ఓమెగా ప్రాజెక్ట్" నిర్మాణానికి గాను ఈ క్రింది సాంకేతిక బృందాన్ని నియమించడం జరిగింది. ఎలక్ట్రికల్ విభాగంతో పాటు మరో మూడు ప్రధాన మిషనరీ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కోసం ఓ నలుగురు సొంత సంస్థ నిపుణులను ఇందుకు కేటాయిస్తున్నాం (వాళ్ళ పేర్లను వాళ్ళు చేయాల్సిన పనులను కూడా ఉదహరించారు). వీరు "బీఓక్యు తోపాటు ఎస్టిమేషన్ కాస్ట్‌ని నిర్ధారించాలి". ఇది అందులోని విషయం. బిఓక్యు అంటే "ఎ బిల్ ఆఫ్ క్వాంటిటీస్ సర్వేయర్ ఆఫ్ కాస్ట్ ఇన్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ అన్నమాట. క్వాటిటీ ఆఫ్ మెటీరియల్స్, ల్యాబర్, అనేవి టెండర్ ప్రక్రియలో ప్రధాన భాగాలుగా ఉంటాయి. ఇదిగో ఇంత వ్యవహారాన్ని నడిపారు. థర్డ్‌పార్టీ వారితో అంచనాలు తయారుచేసేటప్పుడు మరి ఇలా ఇలాంటి ఇంటర్నల్ నియామకాలను ఎందుకు చేశారో అంతా గందరగోళంగా ఉన్నది. అనుమానాలకు తావిస్తున్నది. తమకు నచ్చినట్లు కమీషన్లు దండుకోవచ్చనే ఇలాంటి పనులు చేశారనే అపప్రదని మూటగట్టుకోడానికి సావకాశం ఏర్పడింది. పైగా మిషనరీలో ఒక భాగానికి అంచనా ప్రతిపాదనలను భారీగా పెంచేశారట. ఎందుకంటే అందులోనే ఓ రూపాయి గట్టిగా మిగులుతుందని చెబుతున్నారు. అసలింతకీ ఈ సెక్టార్ తయారుచేసిన "పబ్లిక్‌సెక్టార్‌వారి పాట" ఎంతో బయటకు రావాలి. అంటే వీరు రూపొందించిన అంచనా ఎన్నికోట్లని. దీన్నిబట్టి చూస్తే అంచనాలు సొంతవాళ్ళే వాళ్ళకు నచ్చినట్లు, గిట్టుబాటు అయ్యేట్లు చూసుకుని, రూల్ కోసం థర్డ్‌పార్టీ తో సంతకాలు పెట్టించారని ఎవరైనా ఆరోపిస్తే వీళ్ళేం సమాధానం చెబుతారు. ఇదిలా ఉంటే ఈ అంచనా తయారీ సొంతింట్లో కుంపట్లు రగిల్చినట్లు తెలిసింది. వివాదానికి కారణం మీరంటే మీరంటూ వీధిన పడ్డానికి అంతా సిద్ధమైందట. 3వతేదీ ఎన్నికల ఫలితాల తరువాత ఇది మరింత రొచ్చు కానున్నట్లు వార్తలు గప్పుమంటున్నాయి.

# ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

### - వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

ప్రపంచాన్ని గడగడలాడించిన ఎయిడ్స్ అంటురోగంపై విద్యార్థులకు అవగాహన పెంపొందించుకోవాలని హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. డిసెంబరు 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కలిగే విధంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 1వ తేదీన బహుమతులను అందచేస్తామన్నారు.




సమాజంలో ఎయిడ్స్ సోకే విధానాన్ని అప్రమత్తంతో ఉండాలని, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్‌తోపాటు రెండువందలమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటి పథకాలు పక్కగా అమలు చేస్తాం

పెగడపల్లి – ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేస్తాం, ఆరు గ్యారంటి పథకాలు పక్కగా ఆమలు చేస్తామని గరీబ్ లక్ష్మన్ కుమార్‌ను ఆదరించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ ఓటర్లను వేడుకున్నారు. మండల కేంద్రంలో లక్ష్మణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. ఆరు గ్యారం టీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఐదు సార్లు ఓడిపోయానని ఓటర్లు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిటిసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు అక్కనపెల్లి కూమార్, అమిరిశెట్టి మల్లారెడ్డి, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్. సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, కొమురయ్య, చెట్ల కిషన్, కుంచె రాజేంధర్, మల్లేశం, చాట్ల భాస్కర్, మద్దెల సుధీర్, పటేల్ సత్యానారయణ రెడ్డి, కట్ల సత్తయ్య, కొండ మధుసూదన్, దీకొండ మహేంధర్, జీలా రాకేష్ యాదవ్, వడ్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, అశోక్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రయ్య, తౌటు గంగాధర్, మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.




## బ్రాందిషాప్‌ను తొలగించాలని ఎక్సైజ్ సిఐకి వినతి

దమ్మపేట, నవంబర్ 28 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేట ప్రధాన సెంటర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర గల బ్రాందీషాప్‌ను తొలగించాలని కోరుతూ ఎక్సైజ్ సిఐకు గ్రామస్థులు మంగళవారం వినతి చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నేపధ్యంలో చుట్టుపక్కల పలు కుటుంబాలు నివాసాలు ఉంటున్నాయి. అయితే నిత్యం ఈ బ్రాంది షాప్ వద్ద ఏదో ఒక గొడవ జరుగుతుండటంతో సమీప కుటుంబాలకు చెందిన మహిళలు, చిన్నారులు భయపడుతున్నారని, తాము ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. కావున ఎక్సైజ్ వారు నా ఇబ్బందులను గుర్తించి ఇట్టి బ్రాందిషాప్‌ను తీసివేసి ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆరుకాళ్ల గొర్రెపిల్ల జననం

రఘునాథపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త :



ప్రతీ జంతువుకు నాలుగు కాళ్లు ఉండడం సహజం.. కానీ ఓ గొర్రెకు ఆరుకాళ్లతో గొర్రె పుట్టిన సంఘటన మండలంలోని శివాజీనగర్‌లో మంగళవారం జరిగింది. గ్రామానికిచెందిన శివరాత్రి కొంరయ్య గొర్లమందలోని ఓ గొర్రెకు వింత గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి వింత గొర్రెపిల్లను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. సంఘటన స్థలానికి వచ్చిన కొందరు ప్రజలు సహజంగా ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని, ఇదికూడా అందులో ఒక భాగమని తెలిపారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీలో చేర్చాలి

బచ్చన్నపేట, నవంబరు 28 ప్రభాతవార్త :

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చే వారికే వడ్డెర కులస్తుల పూరినత మద్దతు ఉంటుందని సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వారి సంక్షేమంకోసం పనిచేసే వారికే మద్దతు ఇస్తామని తెలిపారు. అదేవిధంగా ఎస్టీ జాబితాలో చేర్చేవరకు పోరాడుతామన్నారు. సమావేశంలో దండుగుల వెంకటేశ్, కులపెద్దలు పాల్గొన్నారు.

## 30న వేతనంతో కూడిన సెలవుదినం

మహబూబాబాద్, నవంబర్28, ప్రభాతవార్త

ఈ నెల 30న తెలంగాణరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రాష్ట్ర కార్మికశాఖ వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించిందని జిల్లా కార్మికశాఖ సహాయక కార్మిక కమీషనర్ పి.జగదీష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. దుకాణాలు, సంస్థలు, కర్మాగారాలు, ప్రైవేట్ వాణిజ్య సంస్థలు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వేతనాలతో కూడిన సెలవు రోజు అయినందున కార్మికులు, ఉద్యోగులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెర్కొన్నారు.




# ముగిసిన ఎన్నికల ప్రచారం పర్వం -హోరా హోరీగా పార్టీల ప్రచారం

**కారేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :** వైరా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంకాలం ముగియడంతో గత కొన్ని రోజులుగా గ్రామాల్లో హోరా హోరీగా జరిగిన వివిధ పార్టీల ప్రచారం పరి సమాప్తం అయింది. మండలంలో మొత్తం 61 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు మండలంలో ఓటర్ల సంఖ్య 45 వేల 11 మంది కాగా 22178 పురుషుల ఓటర్లు 22830 మహిళలు ఉన్నారు. అధికార బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ లు మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు కార్నర్ మీటింగ్లు ఇంటింటి కార్యక్రమాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు



కాగా సిపిఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం తో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు కాగా 30వ తేదీన పోలింగ్ జరగనున్న క్రమంలో మండలంలో 144 సెక్షన్ అమలు కావడంతో ప్రధాన పార్టీలు గ్రామాల్లో ఓటింగ్ పై దృష్టి సారించారు సింగరేణి మండలంలో 45 వేలకు పైగా ఓటింగ్ జరుగుతుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఈ మండలం ఓట్లపైనే ప్రత్యేక దృష్టి సాధించారు సింగరేణి మండలం లో ఏ పార్టీకి అయితే అధిక మెజార్టీ లభిస్తుందో నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తును తేల్చనున్నాయి గతంలో జరిగిన ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి 2000 మెజారిటీ లభించిన మిగతా మండలాలలో మెజార్టీ సాధించకపోవడంతో స్వల్ప ఓట్ల తేడాతో ఇండిపెండెంట్ అభ్యర్థి లావుడియా రాములు నాయక్ విజయం సాధించారు కాగా విజయం సాధించిన ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీలో చేరాను సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిఆర్ఎస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రధాన పోటీ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్ మధ్యనే జరుగుతుంది.

# పుట్ట మధుకు సెంటిమెంట్ ఫలించేనా..?

**మల్హర్‌రావు, నవంబర్ 28, ప్రభాతవార్త** గతంలో 2014సంవత్సరంలో ఎన్నికల సమయంలో ప్రచారం ముగింపు రోజున మండల కేంద్రమైన తాడిచర్లలో ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యేగా గెలుపొందిన సెంటిమెంట్‌తో ప్రచారం ముగింపు రోజైన మంగళవారం బిఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రచారానికి ముగింపు పలికారు. ఈసందర్భంగా పుట్ట మధు మాటా ్లడుతూ..మల్హర్‌రావు మండలానికి తాడిచర్ల గ్రామాన్ని ఏనాడు పట్టించుకోలేదని, ఇలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఖమ్మంపల్లి వంతెన నిర్మించి దశాబ్దాల మండల కలం నెరవేర్చానని అదేవిధంగా తాడిచర్ల భూపాలపల్లి రహదారి అతి త్వరలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పేదల ఆకలి చూసే మీబిడ్డగా ముందుకొస్తున్న కారు గుర్తుపై ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ పథకాలతో పాటు తన సొంత ఖర్చుతో పేద బిడ్డలకు పెళ్లిండ్లు చేస్తానని, అదేవిధంగా మారుమూల ప్రాంతాల



నుంచి హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు ఉచిత వసతి కల్పిస్తానని హామీ ఇచ్చారు. పేదలకు ఒక పూట అన్నం పెట్టని శ్రీధర్‌బాబు డబ్బుతో గెలవాలని చూస్తున్నారని విమర్శిం చారు. సమావేశానికి అవేశంగా విచ్చేసిన జనం పూల వర్షం కురిపిస్తూ దండలతో పుట్ట మధును సన్మానించారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చెప్యాల రామారావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర్‌రావు, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కోట రవి గౌడ్, పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం బిజేపికి ఓటు వేయండి

**-బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కీర్తిరెడ్డి**

**చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త** డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి కోసం బిజెపికి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి కోరరాఉ. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా పంచిక మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని గిద్దె ముత్తారం, కాల్వపల్లి గ్రామాలలో మంగళవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడారు. భారాస పార్టీ కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి నిధులను దోచుకుందని విమర్శించారు. అవినీతి పార్టీలకు కాలం చెల్లిందని పేర్కొన్నారు. కుటుంబపాలన ఇక రాష్ట్రంలో చెల్లబోదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం తో పాటు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని కేంద్ర



ప్రభుత్వ నిధులేనని చెప్పారు. తనను గెలిపిస్తే భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని, అలాగే యువతకు ఉపాధి కల్పించే ఐటీఐ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. భూపాలపల్లిని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంట్లో ఉన్న అర్హులందరికీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఏడాదికి 4గ్యాస్ సిలిండర్లకు ఉచితంగా అందిస్తామని చెప్పారు. అంగీలు మార్చినట్లు పార్టీలు మారే వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు బీస్కుల రవి, మండల కార్యదర్శి నల్ల శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రఘు , భువనగిరి చింటూ, గణేష్, భువనగిరి కిరణ్, కొత్తూరి నరేష్, జిల్లెల్ల విజేందర్, రఘుపతి, నరెడ్ల రమేష్, మొగిలి, రమేష్, శక్తికేంద్ర ఇంచార్జీ కేతిరి శ్రీనాథ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 144 సెక్షన్ అమలు

### ప్రశాంత వాతావరణంలో ఓటింగ్లో పాల్గొనండి

**కారేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారం ముగిసిన క్రమంలో మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని తెలుపుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రశాంతమైనా వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కోరారు. మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం



48 గంటలకు ముందు ప్రచారం ముగుస్తుందని, అందులో భాగంగా ఈ రోజు 5 గంటల తరువాత ఏలాంటి మీటింగ్లు గాని ర్యాలీలకు గాని అనుమతి నిలివేయడం జరిగిందన్నారు. 48 గంటల ముందు నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. మండల పరిధిలో ఓటర్లును ప్రభావితం చేసే వేరే మండలానికి సంబంధించిన వ్యక్తులు ఎవరు కూడా ఉండకూడదన్నారు. 30వ తారీఖున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు వోట్ హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ట్రాఫిక్ కి ఇబ్బంది కాకుండా వాహనాలను పార్కింగ్ చేసుకొని, సెల్ఫోనును బయట పెట్టి ఆధార్ కార్డు, లైసెన్స్, ఓటర్ ఐడెంటిటి కార్డ్ ను తీసుకొని క్యూ లైన్లో వెళ్లి ఓటింగ్లో పాల్గొనాలన్నారు. 100 మీటర్ల బయట ఎవరు కూడా టెంట్లు కానీ వాహనాలు కానీ, ఎక్కువ మంది ప్రజలు, పార్టీకి సంబంధించిన కార్యకర్తలు కలిసి ఓటర్లను ప్రభావితం చేయకూడదన్నారు. ఓటు వేసిన తర్వాత ఓటర్స్ ఎవరు కూడా పోలింగ్ స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో ఉండకూడదన్నారు. బయట రాష్ట్రాల నుండి ఎక్కువ సంఖ్యలో పోలీసులు వచ్చిరని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగే విధంగా అన్ని పార్టీల వారు పోలీస్ వారికీ సహకరించాలన్నారు.

# ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుంది

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా అన్నారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ 23వేల కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి మైనారిటీలకు ఉచిత విద్యను అందిస్తున్నారని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో మైనారిటీల కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉర్దూ లైబ్రరీ, షాదిఖానా ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా కోరుకంటి చందర్ రెండవ సారి ఎమ్మెల్యేగా ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు మూడవ నెంబర్ బటన్ నొక్కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎండి.పాషా, మౌలానా సహబాజ్, సదర్ ఎండి.సలీయుద్దీన్, అబ్దుల్ ఫిరోజ్, ఎండి.షఫీ, షఫీ అమ్మజీద్‌లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిరథోత్సవం

**రుద్రంగి ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి రథోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవ వేడుకలు నిర్వహించారు. రథంపై ఉంచిన స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలకు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గామ పురవిధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.

# సత్తుపల్లిని జిల్లా చేసి రుణం తీర్చుకుంటా

## -ప్రశాంతతకు మారు పేరు సత్తుపల్లి -విలేకరులతో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర



*సత్తుపల్లి, వనంబర్ 28, ప్రభాతవార్త:*

సత్తుపల్లిని నూతన జిల్లాగా ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల యొక్క రుణం తీర్చుకుంటానని తాజా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ ప్రజల మధ్యే ఉంటూ నియోజకవర్గాన్ని కక్షలు, ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జీవించే విధంగా ప్రజలు ఉన్నారని అలాంటి ప్రశాంత వాతావరణంలో ఉన్న నియోజకవర్గాన్ని కొందరు కుట్రలు, కుతంత్రాలతో కలుషిత వాతావరణంగా మార్చాలని చూస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని రూ. 1000 కోట్లతో అభివృద్ధి చేశానని, నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీయుతంగా అన్ని వర్గాల ప్రజలకు కళ్యాణ లక్ష్మీ, సీఎం సహాయనిధి, రైతు బంధు, దళిత బంధు తదితర పథకాలు మానవీయ కోణంలో అందరికి అందజేశానని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయాలతో చేసిన అభివృద్ధి పనులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని, కీర్తి ప్రతిష్టలు పెంచానని, వ్యక్తిగతంగా తాను ఉద్యోగులు, మరెవరినీ కూడా వ్యక్తిగతంగా ఇబ్బందులు పెట్టలేదని ఈ సందర్భంగా సండ్ర అన్నారు. హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సహాయ, సహకారాలతో తల్లాడలో జూనియర్ కళాశాల, సత్తుపల్లిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. భవిష్యత్‌లో కల్లూరుని మున్సిపాలిటీగా మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని, కుర్ణవల్లి, చెన్నూరు, గంగారంలను నూతనంగా మండలాలుగా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. తాను 15 ఏళ్లగా మీ మధ్యే ఉంటూ మీ సేవకుడిగా, కార్యకర్తగా పని చేశానని, 30న జరగనున్న ఎన్నికలలో రిమోట్ కంట్రోల్ వ్యవస్థ కావాలా ...? నేరుగా ఎమ్మెల్యేని కలిసే సంస్థ కావాలా ? విజ్ఞత గల నియోజకవర్గ ఓటర్లు గమనించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరరావు, జెడ్పిటిసి కె. రామారావు, జిల్లా బీఆర్ఎస్ విభజన విభాగం అధ్యక్షులు చైతన్య, కిష్టారం ఎంపిటీసీ పాలకుర్తి సునిత రాజు, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మిద్దె శ్రీను, ఎస్‌కె. వలి, పర్వతనేని వేణు తదితరులు పాల్గొన్నారు.




## రామానుజవరంలో కార్తీక మాస పూజలు





*తల్లాడ, నవంబర్ 28, ప్రభాతవార్త*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

# మోడిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న జశ్వంత్ ఠాకూర్



**గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:**

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడిని భారతీయ జనతాపార్టి గార్లమండల అద్యక్షులు జశ్వంత్ ఠాకూర్ మర్యాదపూర్వంగా కలిసారు. ఈనెల30న జరుగనున్న అసెంబ్లి ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో బిజెపిపార్టి అభ్యర్థి హుస్సెన్‌నాయక్ గెలుపును కాంక్షిస్తు మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన భారిబహిరంగ సభకు ప్రధాని మోడి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సభాప్రాం గణంకు వస్తున్న ప్రధాని నరేంద్రమోదిని జశ్వంత్ ఠాకూర్ ఎదురుగా కలుసుకొని నమస్కరించారు. ఈసందర్భంగా ఠాకూర్ మాట్లాడుతు గత12 సంవత్సరాలుగా భారతీయ జనతాపార్టిని నమ్ముకొని పార్టి బలోపేతానికి నావంతుగా కృషి చేస్తున్నానన్నారు. నాకంటు ఒకరోజు ముఖ్యస్థానం లభిస్తుందని అనుకుంటు పార్టిలో కష్టపడుతు వస్తున్నాని కాని ఈరోజు దేశప్రధాని మోదిని ఎదురుగా కలుసుకోవడం అంతకు మించిన స్థానం లాంటి గౌరవం పొందానని ఆనందం వ్యక్తం చేశారు. దేశప్రధాని నరేంద్ర మోడిని కలుసుకునే సదాఆవకాశం కల్పించిన పార్టి జిల్లా అద్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు, నియోజకవర్గ అభ్యర్థి హెస్సెన్‌నాయక్, ఇల్లందు నియోజకవర్గ కన్వినర్ బాలగాని గోపికృష్ణ, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పదేండ్లలో డబుల్ బెడ్ రూంలు రాలే.. రేషన్ కార్డులు ఇయ్యలే... జోరుగా ప్రచారం



*రామగిరి-ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాలకు మేలు జరిగిందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. రామగిరి మండలంలోని వెంకట్రావ్‌పల్లి, పెద్దంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామంలోని కార్యకర్తలు, ప్రజలు, మహిళలు శ్రీధర్ బాబుకి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పిట్టలదొర మాటల ప్రభుత్వంలో పదేండ్లలో డబల్ బెడ్ రూంలు రాలేదని, రేషన్ కార్డులు ఇవ్వలేదని ఈ చేతగాని ప్రభుత్వం మాటలకే పరిమితం తప్పా ఆచరణలో శూన్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే మహాలక్ష్మీ పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు 2500 నగదు, 500లకే గ్యాస్, రైతులకు 2లక్షల రుణమాఫీ, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అంధించడంతో పాటు విధ్య, వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 బోనస్, యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5లక్షల విధ్య భరోసా ఋణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని, మరోసారి అత్యధిక మెజార్టితో నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి



*రామగిరి-ప్రభాతవార్త*

కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయాలని, ఐదేండ్లకొకసారి ఓట్ల కోసం వచ్చేటోళ్ళను నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధూకర్ ను అశిర్వదించాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. రామగిరి మండలం సుందిళ్ళ లో కమాన్‌పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి రాజలింగు ఆద్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారసభ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఈద శంకర్ రెడ్డి పాల్గొని మాట్లా డుతూ నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి పనులు చేసిన చరిత్ర పుట్ట మధూకర్ దే అన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జెడ్పీచైర్మన్ గా నిరంతరం మంథని ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకం అందేలా చేశారని వారు తెలిపారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే నాయకులుగా కాకుండా మీ సేవకులుగా పనిచేశారని, ప్రతి పేదకుటుంబానికి తమవంతు సాయం అందించామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తనవంతు సాయం అందించడంతో పాటు తనతల్లీ పేరునా ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు.

మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ బిడ్డల భవిష్యత్ భాద్యతలు తీసుకుంటారని భరోసా ఇస్తున్నారని, అలాంటి నాయకుడిని దూరం చేసుకోవద్దని వారు కోరారు. మన ఓట్లతో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ఏనాడు మన గురించి పట్టించుకోలేదని, మన ఆకలి, కష్టాలు తీర్చాలనే ఆలోచన చేయలేదని వారు విమర్షించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టో తో పాటు పుట్ట మధు మేనిఫేస్టో ను వివరిస్తూ అవగాహన కల్పించారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించండి

**పెగడపల్లి – ప్రభాతవార్త :**

అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు మద్దులపల్లి, వివిధ గ్రామాలలో మంగళవారం ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి అధ్యక్షులు లోక నిర్మల మల్లారెడ్డి, మండల ఆడ్వైజర్ కమిటి అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, ఎంపిటీసీ సభ్యులు గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, సర్పంచ్ గుర్రం అనూష మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:**
ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్ ఆద్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో భారిబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి శివాజీచౌహన్ మాట్లాడుతు ఇల్లందు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టి అభ్యర్థి ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్ గెలుపు కోరుతూ 600టూవీలర్ బౌక్‌లపై బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారిర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే హయాంలో చేసిన అభివృద్దిని గుర్తించాలని నిత్యం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తిరుగుతు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించిన విషయం ప్రజలందరికి తెలుసు అభివృద్దికి ఓటువేయాలని కోరారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే హరిప్రియకు మరోసారి ఆశీర్వదించి గెలుపించి శాసనసభ్యురాలుగా మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గుండెబోయిన నాగమణి, ఉపాద్యక్షులు బుడిగం మురళి, మండల కోఆప్షన్‌సభ్యులు మహ్మద్ ఖదీర్‌బాబా, రైతుసమన్వయ సమితి మండల కన్వినర్ పానుగంటి రాధాకృష్ణ, టౌన్ అద్యక్షులు గాజులు గణేష్, యువజన అద్యక్షులు కట్టా రమేష్, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## మూగబోయిన ప్రచార హోరు

### -పోల్ చిట్టీల పంపిణీపై దృష్టి సారించిన పార్టీలు

### -జోరుగా పంపిణీ చేస్తున్న మద్యం, డబ్బు

**మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికలు చివరిస్థాయికి చేరుకొంది. మంగళవారం 5గంటలకు స్థానిక ఎమ్మెల్యే బరిలో నిలిచిన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మైకులన్ని మూగబోయాయి. ఎన్నికల సంఘం నవంబర్ 28తేదీన నసాయంత్రం 5గంటల వరకు ప్రచారం చేస్తున్న వాహనాలను నిలిపివేయాలని ఆదేశాలు ఉండడంతో వాటికనుగుణంగా వివిధ పార్టీల




నాయకులు ప్రచారాలు నిలిపివేశారు. వారి ఇప్పుడు పోల్‌చిట్టీలు, మద్యం, డబ్బు పంపిణీపై దృష్టి సారించారు. ఈ నెల 30న జరుగనున్న పోలింగ్‌లో అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తెల్చనున్నారు. అధికారమే పరమావదిగా వివిధ రాజకీయ పార్టీలు తమదైన శైలిలో కృషిచేస్తున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు హోరాహోరిగా తలబడ్డాయి. ఎలాగైనా మెజార్టీ స్థానాల్లో విజయం సాదించి అధికార పీఠాన్ని దక్కించుకోవాలన్న ఆకాంక్షతో అహోరాత్రులు నిర్విరామంగా శ్రమించాయి. ఆకర్షణీయమైన పథకాలు, హామీలతో ఓటర్లను మచ్చిక చేసుకోవడం గమనర్హం. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలతో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించి సవాళ్లు, ప్రతి సవాళ్ళతో రాజకీయ ఎత్తుగడులతో ఇటు ప్రజలను అటు ఓటర్లను ముంతెత్తాయి.

## ఓటర్లరా మేల్కొండి..
## మీ భవిష్యత్తుని మీరే ఎన్నుకోండి...




**కామేపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:**
ఒక్క ఓటు.. చరిత్ర గతిని మారుస్తుంది.ఒక్క ఓటు.. మన భవితను మారుస్తుంది.. నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం వద్దు మీ ఓటే ప్రజాస్వామ్యానికి బలం ఓటు హక్కు వినియోగించుకోకుండా మంచి భవిష్యత్తు గురించి ఎలా ఊహిస్తాం. మీ ఓటు తో మీ భవిష్యత్ నాయకుడిని మీరే ఎన్నుకోండి.ఈ మేరకు కామేపల్లి పంచాయితీలో వాల్ రైటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు.ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి సూచన మేరకు స్థానిక పంచాయితీ కార్యదర్శి పెండ్రఅనిల్‌కుమార్ ప్రచారం నిర్వహించి ఓటర్లకు మంగళవారం అవగాహన కల్పించి చైతన్య పరిచారు.

## ఎన్నికల కోడ్ నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కామేపల్లి మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

### అతి సమస్యత్మాక గ్రామాలపై ప్రత్యేక నిఘా

**కామేపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :**



ఎన్నికల కోడ్ నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ మంగళవారం అన్నారు.ఎలక్షన్ కోడ్ నియమాలను ఉల్లంఘించి మండలంలో బెల్ట్ షాపులు, నగదు పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొత్త లింగాల క్రాస్ రోడ్ లో పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అతి సమస్యాత్మక గ్రామమైన పండితాపురంలో పోలీస్ ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.ఈ నెల 30న జరుగునున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో 36 బూతుల్లో పోలింగ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.అందుకు గాను సుమారు 130 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

## పాలేరులో 20వేల మెజార్టీతో గెలుస్తా
## పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ

**ఖమ్మం రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త**
తాను పాలేరులో 15 నుంచి 20వేల మెజార్టీతో గెలుస్తానని పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏ గ్రామం ఎక్కడ ఉందో తెలియని వారు ఈ రోజు ఓట్లు అడుగుతున్నారని, ధన బలంలో గెలవాలని చూస్తున్నారని అన్నారు. తనపై పోటీ చేసే వ్యక్తి ఎవరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కాదన్నారు. రాజకీయాల్లో భిన్నమైన వ్యక్తిని తాను అని, అబద్దం చెప్పనని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. 2014కు ముందు తర్వాత చూసుకుంటే మీకు అభివృద్ధి ఏ విధంగా జరిగిందో తెలుస్తుందన్నారు. మరో అవకాశం ఇవ్వాలని, ఐదు ఏండ్లు పాలేరు ప్రజలకు మరింత సేవలు అందిస్తామన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ఆశీర్వదించాలన్నారు. మున్నేరుకు రిటైనింగ్ వాల్ రూ.700 కోట్లతో నిర్మాణం చేస్తున్నామన్నారు. బైపాస్‌ను ఫోరు లైన్ చేయాలని ప్రతిపాదన పెట్టామన్నారు. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలను సిఎం కేసిఆర్ సహకారంతో మంజూరు చేయించినట్లు తెలిపారు. పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేశామన్నారు. సీతారామ ద్వారా త్వరలోనే పాలేరుకు నీళ్లు వస్తాయన్నారు. జిల్లలో రెండు పంటలు పండుతాయన్నారు.




## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు బాణాపురం విద్యార్థి ఎంపిక



**ముదిగొండ,నవంబర్ 28, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం. యశ్వంత్ ఎస్.జి.ఎఫ్.యూ- 14 బాయిస్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన ఎంపికలో మంచి ప్రతిభ చూపి, త్వరలో మహబూబ్ నగర్ లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొననున్నాడు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, పి.ఇ.టి. వి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్ధిని విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేస్తూ భమిష్యత్తులో మరెన్నో మంచి మిజయాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ష్.. గప్చుప్...

**కామేపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది.తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో భాగంగా నెల రోజులు పాటు హోరెత్తించిన మైకులు, దద్దరిల్లిన దరువులు, రెపరెపలాడిన పార్టీల జెండాలు రెస్ట్ తీసుకుంటున్నాయి. ఈసీ నిబంధనలతో సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. ఇన్నాళ్లు హామీలతో ఇంటింటికీ వెళ్లిన అభ్యర్థులు ఓవర్ టు యూ.. అంటూ తమ తలరాత రాసే అధికారాన్ని అప్పగించారు.గురువారం ఎన్నికల్లో ఇల్లందు గడ్డ బిడ్డలు ఏ తీర్పు ఇవ్వబోతున్నారని కామేపల్లి మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు



**కామేపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పరిధిలోని ఈ పంచాయతీ ఆపరేటర్లు నీరుడు నరేష్, శీలపాక వీరభద్రం, షాహినా మంగళవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ముందస్తుగా వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటరు విధిగా అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని పునరుద్ఘాటించారు.

# మూడోదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల**



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 28 – ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే పీవో, ఏపీవో, ఓపీవోల కేటాయింపునకు మూడవదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల అన్నారు. మంగళవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్, హరికిషోర్, గణేష్ సమక్షంలో ఎన్నికల సంఘం ద్వారా ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో సిబ్బంది మైక్రో అబ్జర్వర్లు కేటాయింపు చేసినట్లు చెప్పారు. మన జిల్లా పరిధిలో ఉన్న 965 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామని, అన్ని శాఖల నుంచి సేకరించిన సిబ్బంది జాబితా మేరకు కేటాయింపు చేస్తున్నామన్నారు. అధనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5558 మంది జాబితా ర్యాండమైజేషన్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి, డీఈవో వెంకటేశ్వర చారీ, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం అధికారి సుశీల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 30న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల చెప్పారు. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున 29వ తేదీన సెలవు ప్రకటించినట్లు ఆమె పేర్కొన్నారు. 30వ తేదీన వ్యాపార సముదాయాలు, వివిధ పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పరిశ్రమలు, కార్మికశాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును గురువారం సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించినట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ గెలుపు కాంక్షిస్తూ పలు సంఘాల మద్దతు

**-పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని కారు గుర్తుపై ఓటు వేయాలని కోరిన పువ్వాడ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :** ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ పలు సంఘాలు, వివిధ రంగాల ప్రజలు మద్దతు తెలిపారు. వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరం బర్హాన్ పురంలో ముదిరాజ్ సంఘం, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో అనంత రామయ్య, ప్రతాపనేని నర్సింహారావు, ఎస్‌పీబీ కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, లింగనబోయిన లక్ష్మణ, అత్కురి హనుమాన్ తదితరులు ఉన్నారు. 53వ డివిజన్ నందు కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని పువ్వాడ ప్రజలను కోరారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీ విద్యా, అమరగాని వెంకన్న, మేదరమెట్ల స్వరూపరాణి పాల్గొన్నారు. 22వ డివిజన్ నందు పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, అమరగాని వెంకన్న, అల్లం దుర్గారావు, బీఆర్‌టీయు రాష్ట్ర నాయకులు పాల్వంచ, షకీన, సిద్దా సాహెబ్, సంజీవ రావు, ఏర్పుల సుదర్శన్, అల్లం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. శ్రీరాం హిల్స్ నందు వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణరావు ఆధ్వర్యంలో జరిగిన చెరుకూరి, మెంతుల శ్రీశైలం, నకిరెకంటి సతీష్, కోటేశ్వరరావు, బొమ్మ, కొప్పు నరేష్, జీవై నరేష్ తదితరులు ఉన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగర రోడ్లు ఒకప్పుడు చాలా దుర్భరమైనవిగా ఉండేవి, కానీ మీ అజయ్ వచ్చాక ఎలా ఉందని, ఖమ్మం నగరం నలువైపులా ఆరు వరుసల రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ఖమ్మంలో ఉన్న అన్ని కూడళ్ళన్ని ఫౌంటెన్లతో ఖమ్మంకి అందాన్ని తీసుకొచ్చా, ఇంటర్నల్ రోడ్స్, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ఇంటింటికి త్రాగునీరు ఇచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండని, ఖమ్మం నగరం తెలంగాణలో ది బెస్ట్ సిటీగా తీర్చిదిద్ది రాబోయే తరాలకు ఉపయోగ పడే విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచే క్రమంలో కొత్త హైటెక్ బస్టాండ్ నిర్మాణం చేశానని, హైదరాబాద్ తరువాత అంత పెద్ద బస్ స్టాండ్ ఖమ్మంలోనే ఉందని, పాత బస్టాండ్‌ని లోకల్, సిటీ బస్టాండ్‌గా మార్చినని, తద్వారా పల్లె వెలుగు బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చానని, ఈ అంశంపై నాకు ఎన్నో అసత్య ప్రచారాలను చేశారని, నా ప్రాణం ఉన్నంత వరకు పాత బస్టాండ్ కొనసాగుతుందని అన్నారు. ప్రజలకు అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన మీ అజయ్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని నియోజకవర్గం ప్రజలందరిని కోరుకుంటున్నానని అన్నారు. మన గుర్తు కారు, మొదటి ఈవీఎం మెషీన్ నందు మొదటి గుర్తు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 28 – ప్రభాతవార్త:** ఈ నెల 29వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. నియోజకవర్గాలకు కేటాయించిన సిబ్బంది బుధవారం ఉదయం 6 గంటలకల్లా పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని, తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, గైర్హాజరైతే ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం విధులు నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తర్వాత సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని 30వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**కొత్తగూడెం క్రైం, నవంబర్ 28 – ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కల్పించేలా జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎస్పీ వినీత్ చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఈ రోజు సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాలను ముగించడం జరిగిందని, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందని, ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. రానున్న 48 గంటల్లో ఎలాంటి డబ్బు, మద్యం, అక్రమ రవాణాకు పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో వచ్చినప్పటి నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.3,09,70,240 నగదును, రూ.19,80,486 విలువైన 1820 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. రూ.68,86,000 విలువైన 238 కేజీల గంజాయిని సీజ్ చేశామని, రూ.1,45,000 విలువైన 2635 కేజీల వెండిని, రూ.5,30,000 విలువ గల 42 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, రానున్న 48 గంటల్లో కూడా పోలీస్ అధికారులు, సిబ్బంది విస్తృత తనిఖీలు చేపడతారని అన్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 28 – ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మంగళవారం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపునకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్‌కేంద్రాల్లో ఓట్ల లెక్కింపునకు టేబుల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లెక్కింపు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. లెక్కింపు కేంద్రంలో ఐరన్ మెస్ ఏర్పాటు చేయాలని, వాహనాలు నిర్దేశించిన స్థలంలో నిలుపుదల చేసే విధంగా సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ స్వామి ఉన్నారు.